www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 09 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 308 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH




## పోర్చుగల్ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము

లిస్బన్,ఏప్రిల్8( వెలుతురు): పోర్చుగల్– భారత్ ద్వైపాక్షిక సంబంధాలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పోర్చుగల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా పోర్చుగల్ 2 లో..

## సబర్మతీ ఆశ్రమంలో సీఎం రేవంత్

- గాంధీజీ కి ఘన నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



2 లో..

## యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు): తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ 2 లో..

# రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు



- ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి
- చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు
- తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు
- ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నరు
- హెచ్ సీయూ భూములపై దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధమా?
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి
- రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్, రేవంత్ సర్కార్ కాదు....
- భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కొనసాగుతోంది
- సీబీఐ విచారణకు సిద్ధమైతే హెచ్ సీయూ భూ కుట్రదారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తాం
- హైదరాబాద్ లో త్వరలో జరగబోయే మీటింగ్ ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు
- ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు
- హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరూ కలిసే మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు
- గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ ను కాపాడేందుకే కేటీఆర్ బీఆర్ఎస్ ను బరిలో దించలేదు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08: తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బులు (ప్రాణ మిత్రులు) గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటు. అందుకు ప్రతిఫలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు. 6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లో..

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

- టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ
- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కెసిఆర్‌పై కేసులు ఎలా పెట్టాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు): తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ–డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ–ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు– సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు– కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ 2 లో..

# ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

- ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- చట్టసవరణ తో డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్
- రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్ స్లాట్ బుకింగ్ విధానం
- సరూర్ నగర్- చంపాపేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల విలీనం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 8:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా



కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (R.O), మేడ్చల్ (R.O), మహబూబ్ నగర్(R.O), 2 లో..

## దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు
# దోషులకు ఉరి

- ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్8( వెలుతురు):



మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును 2 లో..

## పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

- జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



**అహ్మదాబాద్,ఏప్రిల్8( వెలుతురు):** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్య్రోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ 2 లో..

## రేవంత్- కేటీఆర్‌లు తెలంగాణ రాజకీయ నటులు

*బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్*

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఎప్రిల్ 8:** మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడిన ముఖ్యాంశాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ – రేవంత్ రెడ్డి రాజకీయ పాత్రల్లో జీవిస్తున్నారని విమర్శించారు , రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో.గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ (కేటీఆర్) అవినీతిని బయట పెడతామని పెడబొబ్బలు పెట్టారు. ఇప్పుడు అవన్నీ ఉత్తుత్తి మాటలేనని తేటతెల్లమైంది. గత



ప్రభుత్వంలో కేటీఆర్ గుట్టల బేగంపేటలోని 67 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, కోర్టులో సరైన ఆధారాలు దొరకకుండా ప్రైవేట్ 8 లో..

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో
# సంచలన తీర్పు



- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్9( వెలుతురు):** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు 2 లో..

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

- పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు

**అమరావతి,ఏప్రిల్8( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న



పవన్ కళ్యాణ్‌కు ప్రధాని మోడీ ఫోన్
కొడుకు ప్రమాద ఘటనపై ఆరా
ధైర్యంగా ఉండాలని అభయం 2 లో..

## వలంటీర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

- వారికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు లేవు
- జీతభత్యాల విసయంలోనూ స్పష్టత లేదు
- గంజాయి సాగు చేయొద్దని గిరిజనులకు పవన్ హితవు



8 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## పోర్చుగల్ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము

అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసా సోమవారం సాయంత్రం లిస్బన్‌లోని పలాసియో డా అజుడాలో విందు ఏర్పాటు- చేశారు. ఈ విందుకు ద్రౌపది ముర్ము మాజరయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. ఈ సందర్భంగా 'పోర్చుగల్ - భారత్ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు విభిన్న రంగాలలో సహకరించుకుంటూ డైనమిక్ భాగస్వామంగా పరిణామం చెందేందుకు దృఢంగా ఉన్నాయి అని ముర్ము నొక్కి చెప్పారు.

## దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు దోషులకు ఉరి

స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెప్పారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలెరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించిందని చెప్పారు. ఈ పేలుళ్ల సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంబించాలని కిషన్‌రెడ్డి కోరారు.

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

## పవన్ కళ్యాణ్‌కు ప్రధాని మోడీ ఫోన్



జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. సింగపూర్‌లో పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ ఆయనకు ఫోన్ చేశారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందో తెలుసుకుని మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి ధైర్యం చెప్పారు. సింగపూర్‌లో ఎటువంటి సహాయం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని అ÷-నారు. కాగా, సింగపూర్‌లోని రివర్ వ్యాలీలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చదువుకుంటున్న విషయం తెలిసిందే. అయితే శంకర్ చదువుతున్న స్కూల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 15 నుంచి 19 మంది విద్యార్థులకు గాయాలు అవ్వగా.. ఓ బాలుడు మృతిచెందాడు. మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు గాయాలు అయ్యాయి. అగ్నిప్రమాదం కారణంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లింది. అందిరినీ హుటాహుటిన ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. అయితే శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా సమాచారం ఉంటే తాము తెలియ చేస్తామని అభిమానులకు తెలిపారు.

# రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు



ప్రయత్నిస్తుంటే... పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. వాస్తవానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరే. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు సహకరిస్తున్నది రేవంత్ రెడ్డి, కేటీఆర్ లే. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంచింది కేటీఆరే. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు, అంతకుముందు జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించినా వారిలో మార్పు రాకపోగా బీజేపీని దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తుండటం సిగ్గు చేటు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలిసే బీజేపీపై బురదచల్లేందుకు కుట్రలు చేస్తున్నారు. హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలి. ఎందుకంటే కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి పాలన కొనసాగుతోంది. అవినీతిపరులు, భూదోపిడీదారులపై ఉక్కుపాదం మోపే మోదీగారి పాలన కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? తేల్చుకోవాలి.

## సబర్మతీ ఆశ్రమంలో సీఎం రేవంత్

(రాపర్తి భాస్కర్ గౌడ్ )

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో ,ఏప్రిల్ 8:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అహ్మదాబాద్ సబర్మతీ ఆశ్రమంను మంగళ వారం నాడు సందర్శించి జాతిపిత మహాత్మ గాంధీ కి ఘన నివాళులర్పించారు. సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మాగాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను ముఖ్యమంత్రి అడిగి ఈ సందర్భంగా తెలుసుకున్నారు. ఆశ్రమంలో గాంధీ జీ వాడిన చరఖాను తిప్పి దాన్ని పరిశీలించారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన ప్రార్థనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

## యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

ప్రక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళు గా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని మంత్రి తెలిపారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రజలు నేరుగా "registration.telangana.gov.in" వెబ్-సైట్ ద్వారా తమకు అను కూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చున్నారు.

స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్దతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు. అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం,పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్నిసులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించడం జరిగిందని, దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట - సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేయడం జరిగిందని తెలిపారు.

**దస్తావేజులను స్వయంగా తయారు చేసుకోవచ్చు**

రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు పైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృధా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడు తున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

**డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ**

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, డబుల్ రిజిస్ట్రేషన్ లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదేవిధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

# బ్రహ్మకుమారీస్ హెడ్ మోహినీ జీ మృతి పట్ల సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 8:**



బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్‌గా విశిష్ట సేవలందించిన రాజయోగిని దాది రతన్ మోహినీ జీ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదర్శవంతమైన దాది జీ జీవితం ఆధ్యాత్మిక బలానికి, నిర్మలత్వానికి, విశ్వ సోదరభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని కొనియాడారు. వారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా, మార్గదర్శిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.దాది జీ భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా 140కి పైగా దేశాల్లో విస్తరింపజేసి, సమాజానికి శాంతి, మానవతా విలువల సందేశాన్ని అందించారని సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. దాది జీ మృతి రాష్ట్రానికి, దేశానికి, ఆధ్యాత్మిక విశ్వానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. దాది రతన్ మోహినీ జీ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# బేగం పేట్ ఎయిర్ పోర్ట్ ఏరియా లో ఎలాంటి వ్యర్థాలను వేయరాదు

*- ఎయిర్ పోర్ట్ అధికారులు*



**వెలుతురు, బేగంపేట్, ఏప్రిల్ 8.**

హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్పోర్ట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడల సమీపంలో ఎలాంటి చెత్త కాలేబారాలను వేయరాదని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ నందకుమార్ సూచించారు. మంగళవారం నాడు ఆయన ఎయిర్పోర్ట్ ప్రహరీ గోడలన్న ప్రాంతాల్లోని కాలనీల్లో చెత్త పై వేయరాదని అవగాహన సదస్సును నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని కార్యక్రమం ను నిర్వహించ డం తో పాటు ఇండ్ల గోడలకు గోడ ప్రత్రికలను అంటించారు. ఈ కార్యక్రమాన్ని ఎయిర్పోర్ట్ అధికారులు, బేగంపేట్ జి ఏచ్ యమ్ సి అధికారులు సంయుక్తంగా భగత్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్, శ్యామ్ లాల్, రసూల్ పురా తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నంద కుమార్, సివిల్ శాఖ ఇంచార్జి గౌరీశంకర్, జి ఏచ్ ఎమ్ సి అధికారులు మాట్లాడుతూ బేగంపేట్ ఎయిర్పోర్ట్ ప్రహరీ గోడలు ఉన్న ప్రాంతాల్లో చెత్త, కాలేబారాలను వేయడం వల్ల పక్షులు వస్తున్నాయని అన్నారు. దీంతో పక్షుల వల్ల విమానాలు ప్రమాదలకు గురైతున్నాయని వారు పేర్కొన్నారు. పక్షుల నివారణకోసం కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథరిటి ఆధ్వర్యంలో పక్షుల నివారణ కమిటీ నీ వేసిందని తెలిపారు.ఈ కమిటీ సూచనలను ప్రతి ఒక్కరు తప్పకుండ పాటించి విమానాల ప్రమాదల నివారణకు సహకరించాలనివారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎయిర్పోర్ట్, జి హెచ్ యమ్ సి అధికారులు, సిబ్బంది ,8తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):**

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# కొన్నూరులో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన రాచాల

**వనపర్తి జిల్లా వెలుతురు ఏప్రిల్ 08:**

వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా గారు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాచాలను శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు,మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్, గ్రామస్తులు బాలేమియా, కుర్మయ్య, ఖాజా, మొగులయ్య, మురళి, మహేష్, పెంటన్న,శివ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.










**కల్తీ కల్లు కారణంగా ఎందరో జీవితాలు అర్ధంతరంగా ముగిసిపోతున్నాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కల్లు ప్రియుల బలహీనతలను ఆసరాగా చేసుకుని కల్లు డిపో నిర్వాహకులు కల్లు లో నిషేధిత మత్తు పదార్థాలు మోతాదుకు మించి కలిపి విక్రయిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని రాబట్టుకునేందుకు ఈ విధంగా అడ్డదారి ఫార్ములాను వాడుతున్నారు. కల్లు ప్రియుల మానసిక బలహీనతలతో ఆడుకుంటున్నారు. కల్లులో అడ్డగోలుగా నిషేధిత మత్తు పదార్థాలు కలిపి కల్లు ప్రియులకు తాగించడాన్ని అలవాటు చేస్తున్నారు. దీంతో కొద్దికొద్దిగా మత్తుకు అలవాటు పడి, ఒక్క రోజు కూడా కల్లు మత్తు లేకుండా ఉండలేని స్థితిలోకి వెళ్లిపోతున్నారు. కల్తీ కల్లుకు బానిసలవుతున్నారు.**

## రోడ్డున పడేస్తున్న

# కల్తీ కల్లు..

### కృత్రిమంగా కల్లు తయారీ..

### నిరుపేదలు, రోజువారీ కూలీలే టార్గెట్..

### ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు..

**కల్తీ కల్లు కారణంగా ఎందరో జీవితాలు అర్ధంతరంగా ముగిసిపోతున్నాయి**

**వెలుతురు నిజామాబాద్ ఏప్రిల్ 08:**

**నిరుపేదలు, రోజువారీ కూలీలే టార్గెట్..**

డిపో నిర్వాహకులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి నిరుపేదలు, రోజువారీ కూలీలనే టార్గెట్ చేసుకుంటున్నారు. ఎందుకంటే తక్కువ సంపాదనతో పాటు తక్కువ ఖర్చుతోనే పొద్దంతా పడ్డ శ్రమను మరిచిపోయే మత్తు కోసం ఆరాటపడేది వాళ్లే కాబట్టి కల్లు వ్యాపారులు వారినే టార్గెట్ చేసుకుని కల్లు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కల్లు గీసే చెట్లు, వాటి నుంచి ఉత్పత్తయ్యే కల్లుకు, ప్రతిరోజూ కల్లు సేవించే కల్లు క్వాంటిటీకి ఎక్కడా పొంతన ఉండదు. ఎందుకంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఈత చెట్లకు, ప్రతిరోజు జరిగే విక్రయాలకు ఎలాంటి పొంతన ఉండదు. వాడకానికి సరిపడా చెట్లు, వాటినుంచి కల్లు ఉత్పత్తి ఏ మూలకు సరిపోవడం లేదు. దీంతో కృత్రిమంగా కల్లు తయారు చేయడం పైనే దృష్టి సారిస్తున్నారు కల్లు డిపో నిర్వాహకులు.

**కృత్రిమంగా కల్లు తయారీ..**

నీళ్లలో తెల్లగా నురుగు వచ్చేలా ఓ లిక్విడ్ కలిపి కల్లులా కనపడేలా కృత్రిమ కల్లును తయారు చేస్తారు. దానిలో మత్తు కోసం డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి నిషేధిత మత్తు పదార్థాలు కలుపుతారు. కల్లు తాగే వారి అవసరాలను బట్టి కొంచెం మోతాదుకు మించి కూడా డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటివి కలుపుతున్నారు. ఈత చెట్ల నుండి తీసే కల్లు మాదిరిగా కనిపిస్తున్నప్పటికీ సహజసిద్ధమైన కల్లు కాదని తెలిసినా, కృత్రిమంగా మత్తు పదార్థాలు కలిపి తయారుచేసిన కల్లు అని తెలిసినా కల్లు ప్రియులు దాన్నే ఇష్టంగా తాగుతున్నారు. క్రమక్రమంగా కృత్రిమ కల్లుకు బానిసలుగా మారిపోతున్నారు.

**ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు..**

కల్తీ కల్లు విక్రయాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యథేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కల్లు డిపో నిర్వాహకుల నుంచి తమకు రావాల్సిన నెలవారీ ముడుపులు ఠంచనుగా వారి జేబుల్లోకి వెళితే ఎవడెలా చస్తే తమకేంటనే ఉద్దేశంతో ఎక్సైజ్ అధికారులు పనిచేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాన్సువాడ ప్రాంతంలోని బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని దాదాపు 15 మంది కల్లు తాగిన కొందరు వింత వింతగా వ్యవహరిస్తూ ఆస్పత్రి పాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కల్లు తేలేసి కొందరు, మెడను వెనక్కి వాల్చేసి పైకి లేపకుండా స్టిఫ్ గా అలాగే ఉంచి బిత్తర చూపులు చూస్తూ పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తూ కొందరు ఆస్పత్రి పాలయ్యారు. దాదాపు పదిహేను మంది అంతా ఒకే లక్షణాలు కలిగి ఉన్న వారిని వారి కుటుంబ సభ్యులు బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. ముగ్గురి పరిస్థితి కొంచెం ఇబ్బందిగా ఉండటం తో నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరంతా సోమవారం ఉదయం కల్లు తాగిన తరువాతే ఇలాంటి పరిస్థితి ఎదురైందని బాధితుల కుటుంబీకులు తెలిపారు.




# భారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత..







### దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి.

### రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది..

**నారాయణ్ ఖేడ్ వెలుతురు ఏప్రిల్ 08:**

ఈ ఉద్దేశ్యంతో, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారు, మరియు పీసీసీ ఆదేశాల మేరకు నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజకవర్గా ఇంచార్జీ చంద్రశేఖర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, టిజిఐఐసి చైర్మన్ మరియు సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మరియు జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ నియోజక వర్గాల కోఆర్డినేటర్ డాక్టర్ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా డాక్టర్ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.. చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ డాక్టర్ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సంపాదకీయం..

# అప్పులతో ఎంతకాలమీ పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

# గ్యాస్ ధరలతో అదనపు భారం

- **పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం**

**హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):**

పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగుదలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్



సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

- **దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు**
- **ప్రముఖ ఆర్థికవేత్తల విమర్శలు**

**వాషింగ్టన్,ఏప్రిల్8( వెలుతురు):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన



సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్యవ్రోల్బణం, ఆర్థిక లోటు–, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు. ఇందుకోసం కాదు ఆయనకు ఓటేసిందని గుర్తించాలని హెచ్చరిస్తున్నారు.

# ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం

- **నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం**

**కడప,ఏప్రిల్9( వెలుతురు):**

ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే... రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవినవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహా రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ





మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి 18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్' అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. గతంలో నేపాల్ పర్యటనకు వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు.అప్పుడు ఈ ఆలయం ప్రత్యేకత గురించి పెద్ద చర్చే జరిగింది.

# బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు గా వనపల్లి శ్రీనివాస్ రెడ్డి

**ఎంఇ రెడ్డి గార్డెన్ లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్ సీలు**



**వెలుతురు, వనస్థలి పురం, ఏప్రిల్ 8 :**
రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి నూతన అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం నాడు మనసురాబాద్ ఎం,ఇ రెడ్డి గార్డెన్స్ లో బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు మరియు రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ , మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య , ఏవీఎన్ రెడ్డి లతో పాటు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , ఎల్. బి. నగర్ నియోజకవర్గ బిజెపి కార్పొరేటర్లు ఇతర బీజేపీ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సభ విజయవంతం కోసం రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నేతల సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్యేలు- ముఖ్య నేతలు



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 8:**
ఈనెల 27 న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం, రజతోత్సవ మహాసభల ను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు , ఈ నేపథ్యంలో మంగళ వారం నాడు రంగారెడ్డి జిల్లా చెందిన శాసనసభ్యులు మరియు ముఖ్య నేతలతో కలిసి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి ,సుధీర్ రెడ్డి ,యువ నాయకులు కార్తిక్ రెడ్డి , బన్నీ మరియు జిల్లా పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్ పల్లి ఏప్రిల్ 8 వెలుతురు:**
ఈనె ల 27న వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని.. నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవుతూ ఉన్నారని అన్నారు. బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యమై ప్రజలు స్వచ్ఛందంగా సభలో పాల్గొనేలా నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, హరీష్ రావు, కలిదిండి రోజా, రామకృష్ణ, గోపా శ్రీనివాస్, పి. శ్రీకాంత్, కలీం , సిద్ధం శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా , ఏప్రిల్ 8:**
ఇబ్రహీం పట్నం నియోజక వర్గం తొర్రూర్ గ్రామం లోని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయం లో మంగళ వారం నాడు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో మున్సిపల్,మెట్రో వాటర్, సివిల్ సప్లై, RWS,మరియు R&B అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజక వర్గంలో ఉన్న సమస్యలను పరిష్కర0 చేయాలని అధికారులకు సూచించారు, అలాగే వేసవి కాలంలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు, అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆయా శాఖల అధికారులతో ఒక్కో శాఖ వారీగా సమీక్ష నిర్వహించి అ శాఖ అధికారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అలాగే ప్రతి శాఖ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టాలని సూచించారు,



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 8:**
పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం వంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రంగంపేట గ్రామానికి చెందిన పి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుండి రూ. 25000 ఆర్థిక సహాయం మంజూరు అయింది. సదరు చెక్కును మంగళవారం ఎమ్మెల్యే హైదరాబాదులోని మాదాపూర్ లో గల తన నివాసంలో బాధిత మహిళ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళ కుటుంబ సభ్యులతో పాటు బిఆర్ఎ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేధించిన చిరాగ్ పల్లి పోలీసులు

- జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి వెల్లడి...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**
సంగారెడ్డి జిల్లా మొగడంపల్లి మండలం ధనసిరి హత్య కేసులో చిరాగ్ పల్లి పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి హత్య ఘటన వివరాలు వెల్లడించారు. మొగడంపల్లి మండలం ధనసిరి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అబ్బాస్(25) ఈనెల 6న గ్రామ పొలిమేరల్లో స్నేహితులతో కలిసి దావత్ చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ఖలీల్ షా అతడి స్నేహితుడు మెహతాబ్ తో కలిసి వెళ్లి వేట కొడవళ్ళతో దారుణంగా నరికి హత్య చేశారు. నిందితుడు ఖలీల్ షా తల్లితో హత్యకు గురైన అబ్బాస్ తరచూ ఫోన్ చేసి మాట్లాడడం, వేధింపులకు గురి చేయడం తట్టుకోలేక ఖలీల్ షా హత్యకు పాల్పడినట్లు డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. నిందితులు హత్య అనంతరం పారిపోతూ ద్విచక్ర వాహనంపై వస్తున్న శేఖర్ ను ఎయిర్ గన్ తో బెదిరించి అతని బైక్ను ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. నిందితులు మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని హుగట్ నగర్ లో ఉన్నారనే సమాచారంతో దాడి చేసి అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలిస్తున్నట్లు చెప్పారు. నిందితుల వద్ద బైక్, స్కూటీ సహా రెండు కత్తులు, ఎయిర్ గన్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. హత్య కేసులో నిందితులను త్వరగా అదుపులోకి తీసుకున్న సీఐ శివలింగం, ఎస్సై రాజేందర్ రెడ్డిని డిఎస్పి అభినందించారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మన అందరిది

- మాజీ మాజి మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం జాడిమల్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్, టీపీసీసీ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారిని టీపీసీసీ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ధనలక్ష్మి లకు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ....డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మన అందరిది అని పేర్కొన్నారు. మనమందరం సమానమే అందరం కలిసి కట్టుగా వుండి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. కులాలకు మతాలకు అతీతంగా పని చేసే పార్టీ ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్, మాజీ ఎంపిపి గుండారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మాజీ సర్పంచ్ అర్షద్ పటేల్, మాజీ సర్పంచ్ మల్లికార్జున్, శివా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముకుంద్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భీమనపల్లి సైదులు కరెంట్ షాక్ కొట్టి మృతి

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గట్టుపల్ వెలుతురు ఏప్రిల్ 08:**
నల్గొండ జిల్లా గట్టుపల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన భీమనపల్లి సైదులు ఇటీవల ప్రమాదవశాత్తు వ్యవసాయ బావివద్ద విద్యుత్ షాక్ కొట్టి మరణించారు. కంచుకట్ల సంపత్ మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నామని జగన్నాథం గట్టుప్పల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి సైదులు పవిత్ర ఆత్మకు శాంతికి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సైదులు కుమారుడైన చింటు కు(20,000) ఇరువైవేల రూపాయలు, అదేవిధంగా గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం (10,000) పదివేల రూపాయలు మొత్తం రూపాయలు (30,000) 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆ కుటుంబాన్ని సందర్శించిన వారిలో అంతంపేట తాజా మాజీ సర్పంచ్ శంకర్ ,నడ్డి శంకర్ భీమనపల్లి రాములు నామాపురం మాజీ ఉప సర్పంచ్, అంతంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలయ్య, శ్రీను, గూడెపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయ సమస్యను పరిష్కరించాలి

- బీజేపీ నేత అప్పం శ్రావణ్ కుమార్ డిమాండ్



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయ సమస్యను పరిష్కరించాలని బీజేపీ నేత అప్పం శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల విద్యుత్ కోతలు పెరిగిన నేపథ్యంలో ప్రజల తరపున శ్రావణ్ స్పందించారు. ఈ విషయమై శ్రవణ్ మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న సబ్ స్టేషన్ కు అదనంగా మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అప్పం శ్రావణ్ విద్యుత్ శాఖ అధికారులతో పాటు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం దారుణం

- మాజీ ఎస్సి కార్పొరేషన్, వై.నరోత్తం

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**



అంతర్జాతీయ మార్కెట్ లో చమురు ధరలు తగ్గుతు ఉంటే ఒకే రోజు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం దారుణంమని మాజీ ఎస్సి కార్పొరేషన్, వై.నరోత్తం ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వంట గ్యాస్ ధర సుమారు 130% పెరిగిందని, అదేవిదంగా పెట్రోల్ ధరలు 51%, డీజిల్ ధరలు 74% పెరిగాయాయని అన్నారు. ఎక్సైజ్ ట్యాక్స్ పేరిట ధరలు పెంచడం సామాన్యుని నడ్డి విరచడమేనని అన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

## మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**
ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తండాలో జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్, టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధనలక్ష్మి, మండల అధ్యక్షులు మొహమ్మద్ మాక్సూద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండా రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ హర్షద్ జమా పటేల్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజోల్ గ్రామంలో కుక్కలకు సోకిన రాబిస్ వైరస్

- జహీరాబాద్ టూ టౌన్ బీజేపీ అధ్యక్షులు బసంతపూర్ రమేష్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని రంజోల్ గ్రామంలో వీధి కుక్కలకి రాబిస్ వైరస్ సోకి చనిపోతున్నాయని జహీరాబాద్ టూ టౌన్ బీజేపీ అధ్యక్షులు బసంతపూర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాబిస్ వైరస్ సోకిన కుక్కలకి రాబిస్ వ్యాక్సిన్ ఇచ్చి వైరస్ బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కోరారు. అదేవిదంగా వైరస్ సోకి మరణించిన కుక్కలను మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తొలగించాలని కోరారు.

# మునుగోడును సస్యశ్యామలం చేయడానికి ముందుచూపు ప్రణాళికలు

- ఉరుమడ్ల గ్రామం నుండి కిష్టాపురం వరకు11.5 కిలోమీటర్ల మేర బ్రాహ్మణ వెల్లంల లెఫ్ట్ మెయిన్ కెనాల్ విస్తరణ
- మునుగోడు మండలం లో కృష్ణా నీటితో 25 వేల ఎకరాల ఆయకట్టును పెంచే దిశగా ప్రణాళికలు
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఇంజనీర్లతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సమీక్ష



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**
బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని భూములను సస్యశ్యామలం చేసే దిశ గా అడుగులు ముందుకు పడుతున్నాయి. ప్రస్తుతం ఉరుమడ్ల గ్రామం వరకే ఉన్న బ్రాహ్మణ వెల్లంల లెఫ్ట్ మెయిన్ కెనాల్ ను కిష్టాపురం గ్రామం వరకు 11.5 కిలోమీటర్ల మేర విస్తరించి వీలైనంత ఆయకట్టుకు నీటిని అందించే విధంగా ప్రపోజల్స్ రెడీ చేసి పనులు మొదలుపెట్టాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో అవసరం అయితే కిష్టాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చుకొని అక్కడినుండి ఎగువ ప్రాంతానికి లిఫ్ట్ ల ద్వార నీరందించాలన్నారు.. కిష్టాపురం వరకు వచ్చే మెయిన్ కెనాల్ తో పాటు కిష్టాపురం తర్వాత ఎంతవరకు వెసులుబాటు ఉంటే అంత వరకు డిస్ట్రిబ్యూషన్ కాలువలు తవ్వడానికి కావలసిన సర్వే, భూసే కరణ పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు.. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టులో సరిపడా నీరు ఉండేలా పానగల్లు ఉదయ సముద్రం నుండి నీటిని తీసుకొని వచ్చే వానకాలం పంటలకు రెడీగా ఉండాలని అన్నారు భవిష్యత్తులో ఎస్ఎల్బీసి టన్నెల్ పనులు పూర్తయిన తర్వాత కృష్ణా నీటిని సమృద్ధిగా వాడుకోవడానికి పానగల్లు ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కెపాసిటీ పెంచుకోవాల్సి ఉంటుందన్నారు.. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలో ఆయకట్టును సాధ్యమైనంతవరకు పెంచే విధంగా పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ విటలేశ్వర్, ఏ ఈ ఈ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు

# రామన్నపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 8**
మండలంలోని మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ యందు మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఈనెల 27న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రోజున అన్ని గ్రామాలలో, పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని, అదేవిధంగా 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ రథోత్సవ సభ వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే పార్టీ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గోరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్, మాజీ సర్పంచులు పిట్టె కృష్ణారెడ్డి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బదుల రమేష్, అంతటి రమేష్, మందడి సాగర్ రెడ్డి, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశం, కోనూరు ముత్తయ్య, జంగిలి నరసింహ, ఆవుల శ్రీధర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మిరియాల మల్లేశం, లవణం రాము, బొడ్డుఅల్లయ్య, ఎండి అజాజ్, బొలుగుల కృష్ణ, వివిధ గ్రామాల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ళ అశోక్, పైళ్ళ ప్రతాపరెడ్డి, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, పున్న వెంకటేశం, బొల్లం సతీష్, గుండు రమేష్, జోగు సత్యనారాయణ, వర్కల రవీందర్, నాయకులు ఆవుల నరేందర్, కన్నెబోయిన వెంకటేశం, మామిళ్ల కుమార్, మోటె రవీందర్, కేస వీరస్వామి, బొడ్డుపల్లి రాజు, రాస వెంకటేశ్వర్లు, రవ్వ నరసింహ, సింగన బోయిన దశరథ, గర్దాస్ కరుణాకర్, నల్ల సైదులు, ఎడ్ల సురేష్, దాడి పెల్లి మహేష్, కొండగడప చింటూ, పోలిపాక స్వామి, శివరాత్రి కుమార్ బాబు, శివగణేష్, మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలి

- రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య
- రామన్నపేట మండల రజక వృత్తిదారుల సదస్సు





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 8**
రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల స్థాయి సదస్సు లక్ష్మీ నరసింహ స్వామి మినీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మండల వ్యాప్తంగా రజకులు భారీ సంఖ్యలో చాకలి ఐలమ్మకు ర్యాలీ అనంతరం జరిగిన, సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆశయ మాట్లాడుతూ, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన రజకవృత్తిదారుల రక్షణ కోసం అన్నారు. ఎకరాలుగా వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న రజకులు వెనుకబడి పేదరికంలోనే మగ్గుతున్నారని. వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేల కోట్ల రూపాయలు అర్జిస్తున్నాయని, అన్నారు. గ్రామీణ ముఖ్య వృత్తుల్లో రజక వృత్తి ప్రధానమైనది. లాండ్రీ, వాషింగ్ మిషన్, ఐరన్ లాంటి పనులలో అదునాతన సంతరించుకుంటున్నా ప్రభుత్వాల నుండి ప్రోత్సహకం అందడం లేదన్నారు. రజకులకు జీవో 2ప్రకారం 250యూనిట్ల పథకం కింద ఇస్త్రీ చేసే వృత్తిదారులకు విద్యుత్ బకాయిలు ప్రతినిలా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దావకాన గురుకులాలు హాస్టల్లో పోలీస్ బెటాలియన్లు వివిధ దేవస్థానాలు ప్రభుత్వ వసతి గృహాల్లో కాంట్రాక్టు రజక సొసైటీలకే ఇచ్చే విధంగా జీవో నెంబర్ 102 అమలు చేయాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా రజక వృత్తిదారులకి వ్యక్తిగత రుణాలు 10 లక్షలు అందివ్వాలి. గ్రామాల్లో గతంలో కేటాయించిన ఇనాం, అసైన్మెంట్ భూములకు పట్టాలు చేయాలి. వెంటనే పాలకవర్గా నియమించి బీసీ రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, హాలో అన్యాక్రాంతమవుతున్న ధోబి గాట్లను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి,మండల అధ్యక్షులు కొండూరి శంకర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం,పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్,బోనగిరి శ్రీను,అక్కెనపల్లి లింగయ్య,అక్కెనపల్లి సైదులు,నడిగోటి రమేష్,బాసాని దుర్గమ్మ, పొట్లచెర్వు శంకరయ్య, గంప సత్తయ్య, దావనూరు గోపాల్, నాంపల్లి బిక్షమయ్య,నడిగోటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం చర్యలు

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### మాసాయిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**యాదగిరిగుట్ట , వెలుతురు న్యూస్, ( ఏప్రిల్ 8 )**
రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుంది అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో యాదగిరిగుట్ట పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా తాము పండించిన ధాన్యాన్ని సకాలంలో గిట్టుబాటు ధరకు అమ్ముకునేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఎలాంటి తరుగు లేకుండా ఒక్క కేజీ కూడా తగ్గకుండా రైతులు తమ పండించిన ధాన్యం మొత్తాన్ని మంచి ధరకు అమ్ముకునేలా సహకరిస్తున్నామని అన్నారు రైతులు తమ పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఇక్కడ ధాన్యాన్ని అమ్ముకొని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాసాయిపేట నా సొంత గ్రామం లాంటిది, వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతా లోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. అలాంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతుధరకల్పిస్తున్నామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బంది పడద్దని రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, కోల లింగం గౌడ్ , ఏమాల ఏలేందర్ రెడ్డి, పాండవుల సత్య ప్రకాష్ , కల్లెం విజయ జహంగీర్ గౌడ్, ఎండి యాకూబ్ , కోల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# తన్నీరు హరీష్ రావు కి ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**వలిగొండ న్యూస్ ఏప్రిల్ 8**
మాజీ మంత్రి హరీష్ రావు రోజు వారి పర్యాటన భాగంగా మోత్కూరు మండలం దాచారంకి వెళ్తుండగా, వలిగొండ మండలం నాగారం వద్ద స్వాగతం పలికిన, నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.

# చౌటుప్పల్ రూరల్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

### -ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 8 :**
మండల కేంద్రం అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి, సీ.ఈ.సి గ్రూపుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ మంగళవారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై ఉండగా,ఇంకా అప్లై చేయని విద్యార్థులకు చివరి అవకాశంగా ఫిబ్రవరి నెల 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువును పెంచినట్టు, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. మొదటగా దరఖాస్తు చేసిన మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే బ్యాక్ లాగ్ లో ఉన్న ఖాళీలకు కూడా అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని, గత విద్యా సంవత్సరంలో పది,ఇంటర్‌లో 100% ఫలితాలు సాధించడంతో పాటు, పూర్వ విద్యార్థులు దేశంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారని అన్నారు.పాఠశాలలో 3 ఎకరాల్లో విస్తరించిన ప్లే గ్రౌండ్, విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా, 400 మందికి సరిపోయే డార్మిటరీ,ఉచిత బోధన, భోజనం వంటి సదుపాయాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ల బోధనతో పాటు, ఉదయం నుండి రాత్రివరకు స్టడీ హౌర్స్, టీచర్లు, కేర్ టేకర్ల పర్యవేక్షణ ఉంటుందని కావలసిన వివరాలకు 91 79950 57989 సంప్రదించాలని కోరారు.

# ఘనంగా మాలతి - మల్లేశం గౌడ్ పెళ్లి రోజు వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 8**
మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సీనియర్ రిపోర్టర్ కొండ మల్లేష్ గౌడ్ – మాలతిల 21వ పెళ్లిరోజు వేడుకలు హైదరాబాద్ నాగోల్ లో కన్సిటో మైండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ లో సీ.ఈ.ఓ అండ్ ఫౌండర్ అంతటి చాణిక్య మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కట్టగూరి ప్రసాద్ బాబు,కొండ శ్రీనివాస్ గౌడ్,కొండ సంతోష్ కుమార్ గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్,కొండ కాటంరాజు గౌడ్, కొండ నరేందర్ గౌడ్,బొడ్డు పెల్లి సాలయ్య, కొండ రాఘవేంద్ర గౌడ్, బొడ్డుపల్లి మహేష్, పబ్బతి చింటూ, కొండ వెంకటేశం, కొండ సాయినాధ్, అంతటి నందు, కొండ శశికాంత్, బొడ్డుపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 8**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపుల గ్రామం నందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో దేవి రెడ్డి సావిత్రమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు జి.పారిజాత, పద్మా రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, భాస్కర్ ,ఏ ఏపీసీ చైర్మన్ ఏ ధనమ్మ , పిఎస్ చైర్మన్ మహేశ్వరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు, గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వెళ్ళుతున్న హరీష్ రావుకు బీఆర్ ఎస్ నేతల స్వాగతం

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 8:**



సూర్యా పేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పర్యటనకు వెళ్తుండగా ఆయనకు స్వాగతం పలికిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ,జిల్లా పార్టీ అధ్యక్షులు కంచెర్ల రామకృష్ణరెడ్డి ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభుకర్ రెడ్డి తో పాటుగా బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్థం పర్ధం లేని విమర్శలు చేస్తే సహించేది లేదు : బీర్ల



**ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలి . ఆ తర్వాత అంతా కలిసి అభివృద్ధి కోసం పని చేయాలి**

**బీర్ల ఐలయ్యకు నీళ్ల ఐలయ్యగా పేరు వస్తుందని కొందరు ఓర్వలేక పోతున్నారు**

**బయటి ప్రాంతాల వారు దూరప్రాంతాల వారు తనను అభినందిస్తుంటే , తన సొంత ప్రాంతం వారే విమర్శించడం బాదేస్తోంది.**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకే ఒక్క బీసీ ఎమ్మెల్యేను. ఒక బీసీ ఎమ్మెల్యేగా తాను పేరు తెచ్చుకోవడాన్ని కొందరు ఓర్వలేకపోతున్నారు**

**నిర్మాణాత్మకమైన సలహాలు సూచనలు ఇస్తే వాటిని స్వీకరిస్తా. అర్థంలేని విమర్శలు చేస్తే వాటిని గట్టిగా తిప్పి కొడతా**

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాట్ కామెంట్స్**

**రాజకీయ చర్చకు తెరతీసిన బీర్ల వ్యాఖ్యలు**

( పుట్ట హనుమంత్ )

**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్ , ( ఏప్రిల్ 8 )**

అర్థం పర్ధం లేని విమర్శలు చిల్లర మల్లర ఆరోపణలు చేస్తే సహించేది లేదని అలాంటి విమర్శలు చేసిన వారికి తగిన విధంగా బుద్ధి చెబుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘాటుగా వ్యాఖ్యానించారు. మంగళవారం మాసాయిపేట లో ఆయన చేసిన హాట్ కామెంట్స్ రాజకీయ చర్చకు తెరతీసింది. మాసాయిపేట గ్రామంలో కొత్తచెరువు లో నీళ్లు నింపకుండా నేను అడ్డుపడుతున్నానంటూ కొందరు విమర్శలు చేస్తున్నారని ఇది సరి అయింది కాదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. అక్కడ నా భూములు ఉన్నందున నేనే ఆ చెరువులో నీళ్లు నింపకుండా అడ్డుపడుతున్నానని ప్రతిపక్షాలకు చెందినవారు అర్థం లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. b మాసాయిపేట కొత్తచెరువు ఎత్తైన ప్రాంతంలో ఉంటుందని సైదాపురం నుండి అక్కడికి నీళ్లు పంపించాలంటే లిఫ్ట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో కచ్చితంగా లిఫ్ట్ ఏర్పాటు చేసి అయినా ఆ చెరువును కూడా కచ్చితంగా గోదావరి జలాలతో నింపి తీరుతామని అన్నారు. తన భూములు అక్కడ ఉండడం వల్లే ఆ చెరువులోకి నీళ్లు రాకుండా చేస్తున్నాను అనే వారికి కనీస పరిజ్ఞానం , అవగాహన లేదని అన్నారు. అవసరమైతే తాను పది ఎకరాలు ఇచ్చి అయినా , పది లక్షల రూపాయలు సొంతంగా ఖర్చు చేసి అయినా కాలువ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు . మాసాయిపేట కొత్తచెరువు లోకి నీళ్లు ఎలా వస్తాయో సోర్స్ చెప్పాలని కోరారు. ఏ విధంగా అయితే ఆ చెరువులోకి నీళ్లు వస్తాయో సలహాలు సూచనలు ఇవ్వాలని , ఆ చెరువులోకి నీళ్లు వచ్చే అవకాశం ఉంటే వెంటనే నీళ్లు నింపేందుకు కచ్చితంగా తాను సొంత భూమిని వదులుకొని, సొంత డబ్బులు ఖర్చు చేసుకొని ఆయన కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని ఎన్నికల తరువాత అందరం కలిసికట్టుగా అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరి జెండా వారు పట్టుకుని పోరాడాలని కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ జెండాలు పక్కన పెట్టి అభివృద్ధి ఒక్కటే ఎజెండాగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. నల్గొండ జిల్లాలో ఒకే ఒక్క బీసీ ఎమ్మెల్యేగా గెలుపొందానని , బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలుపొందడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. తాను నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడుతుంటే తనకు మంచి పేరు వస్తుంటే చూసి ఓర్వలేక బీసీ బిడ్డ అయినా తనపై కొందరు బీసీ నాయకులు బీసీ కార్యకర్తల చేతనే విమర్శలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి జరిగేందుకు అభివృద్ధి జరిగేందుకు తనకు తగిన సలహాలు సూచనలు ఇస్తే ఖచ్చితంగా వాటిని పరిగణనలోకి తీసుకుంటానని అన్నారు. దూరప్రాంతాలకు చెందినవారు తన కృషిని తన పని తనాన్ని మెచ్చుకుంటూ తనను అభినందిస్తున్నారని కానీ తన సొంత మండలం సొంత నియోజకవర్గం వారే పనికట్టుకుని విమర్శించడం మంచిది కాదని అన్నారు. బీర్ల ఐలయ్య నీళ్ల ఐలయ్యగా మారి ప్రజల్లో మంచి పేరు వస్తుందని ప్రతిపక్షాల వారు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా తనపై విమర్శలు చేసేవారు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని లేకపోతే సహించేది లేదని అన్నారు. ఏది ఏమైనప్పటికీ మంగళవారం మాసాయిపేటలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన ఈ వ్యాఖ్యలు ఆసక్తికరమైన రాజకీయ చర్చకు తెరలేపింది.

# రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం

- **ప్రజల అభ్యున్నతే నా లక్ష్యం**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్సీ బొడిగె శోభతో కలిసి కొడిమ్యాలలో రోడ్డు పనులను ప్రారంభించిన బండి సంజయ్**
- **రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి**









కొడిమ్యాల మండలం వెలుతురు ఏప్రిల్ 08:
రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలం సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి కేంద్ర మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతోపాటు కొడిమ్యాల మండల కేంద్రంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. వీటిలో 23 లక్షల 50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే. అట్లాగే 2 కోట్ల 59 లక్షల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నిర్మించిన సీసీ రోడ్లను, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం, బొడిగె శోభతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ. 3. 5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తా"అని పేర్కొన్నారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారికి తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య తరుపున కొన్ని ప్రశ్నలు

1) నిజంగా మీకు బీసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే 10 ఏండ్లు మీ పార్టీ అధికారం లో ఉంది కదా అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని..
2) తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పి ,ఒక్క శాతం రిజర్వేషన్లను పెంచక పొగ పంచాయితీ ఎన్నికలలో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి కుదించిన పాపం ఎవరిది, మీది కాదా ?
3) సమగ్ర కుటుంబ సర్వే చేసి బిసిల లెక్కలు తేల్చకుండా దాచి పెట్టింది మీరు కాదా?
4) 20 వేల కోట్లతో బీసీలకు సబ్ ప్లాన్ పెట్టీ బీసీ కులాలను ఆదుకుంటామని చెప్పి ,సబ్ ప్లాన్ ఊసే లేకుంటా చేసింది ఎవరు మీ పార్టీ కాదా ?
5) గత 10 ఏండ్ల కాలంలో ఒక్క కుల సంగానికైన ప్రగతి భవనం లో కలిసే అవకాశం ఇచ్చారా,ఏనాడైనా సమస్యలు తెలుసుకున్నారా ?
6) మహాత్మ జ్యోతిరావు ఫూలే, సావిత్రి బాయి పూలే తో పాటు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం, దొడ్డ కొమురయ్య, చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్ సారు, కొండా లక్ష్మణ్ బాపూజీ , శ్రీకాంత్ చారి, కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి తెలంగాణ అమర వీరులు విగ్రహాలు ట్యాంక్ బండ్ పైన పెట్టమంటే ఒక్క విగ్రహాన్నైన పెట్టారా మీ ప్రభుత్వం..
7) మహనీయుల విగ్రహాలకు స్థలం దొరకదు,బడ్జెట్ ఉండదు, కానీ 48 గంటల్లో పీవీ నరసింహా రావు గారికి స్థలము దొరికింది విగ్రహం ఏర్పాటు అయింది..
8) 10 ఏండ్ల లో పార్టీ అధ్యక్షులు మీ నాన్న గారే, కార్యనిర్వహణ అధ్యక్షులు మీ అన్నగారే, ముఖ్యమంత్రి సీటు మీదే మంత్రులు మీరే, నామినేటెడ్ పదవులు మీకే వ్యాపారాలు, కాంట్రాక్టులు మీ వారే..
9) మీ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఎంత మంది మహిళలకు క్యాబినెట్ లో అవకాశం ఇచ్చారు ,?
10) 100 కోట్లతో ఎంబీసీలకు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఎంబిసి కార్పొరేషన్ చైర్మెన్ గా తాడురీ శ్రీనివాస్ గారిని నియమించి ఎన్ని కోట్లు ఇచ్చారో కాస్త చెబితే బాగుండేది అక్కడికి వచ్చిన మా బీసీ సోదరులు వినే వారు...
11) పొద్దున లేస్తే బీసీ బీసీ అంటున్నారు కదా మొన్న డిల్లీలో పెట్టిన బీసీ ధర్నాకు ఎందుకు రాలేదు మీరు మీపార్టీ నాయకులు.
12) బీసీ బిల్లులో సాకులు వెతికే మీరు గత ఆరు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుపైన మీ అభిప్రాయాలు , సలహాలు సూచనలు అడిగారు కదా, మరి అసెంబ్లీకి వచ్చి మీ నాన్న గారు ఎందుకు సలహాలు ఇవ్వలేదు, ఇప్పుడెందుకు ఈ మొసలి కన్నీరు..
13) అధికారం పోతే కానీ మీకు మీ పార్టీకి బీసీలు గుర్తుకు రాలేదు. బీసీలు అంటే మీ దృష్టిలో ఓట్లు వేసే ఎంత్రాలు.. పల్లకీలు మోసే బోగీలు, జిందా బాదులు కొట్టే కార్య కర్తలు..అంతే కదా కవితక్కా?

### బీసీ సోదరులారా అడగండి ఈ ప్రశ్నలకు సమాధానం,,



**ఎస్. దుర్గయ్య గౌడ్ అధ్యక్షులు**
**తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య...**
**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం



**వెలుతురు , తుక్కుగూడ 08ఏప్రిల్:**
మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని అనేక అభివృద్ధి కార్యక్రమలు చేపట్టినప్పటికి వాటిని పూర్తి చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు .రావిరాల గ్రామం లోని మూడవ వార్డు లో సీసీ రోడ్డు,డ్రైనేజీ,వీధి దీపాల కోసం పోల్స్ ,స్మశానవాటికకు ప్రహరీగోడా. గురుంచి ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు. అన్ని పనులకి టెండర్లు పూర్తి చేసాం అని అధికారులు చెప్పుకోస్తున్నారు . టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్ల విషయానికి వస్తే అధికారులు ముందు చేసినా పనులకి బిల్లులు ఇవ్వడం లేదు అందుకే ఈ పనులు చేయడం లేదు అని మొండి చేయి చూపిస్తున్నారు.ఇక్కడ ఇబందులు పడుతుంది ప్రజలు, ప్రజల సమస్యలు పట్టించుకోని మున్సిపాలిటీ లోని ప్రతి అభివృద్ధి కార్యక్రమన్ని పూర్తి చేసి ప్రజల గోడు వినాలని ప్రభుత్వన్ని ప్రజలు కోరుతున్నారు.

# ఆదర్శ కిరణం ప్రత్యేక సంచిక ఆవిష్కరణ..



**వెలుతురు,హైదరాబాద్ 05ఏప్రిల్ :**
శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదర్శ కిరణం మాసపత్రిక ప్రత్యేక సంచికను బీసీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మంగళవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఆదర్శ కిరణం బడు గు బలహీన వర్గాల మాసపత్రిక అన్నారు. బీసీల వార్తలను ఎంతో ప్రాధాన్యత ఇస్తూ బిసిల హక్కుల కోసం పోరాటం చేస్తు ప్రతి నెల సంచిక విడుదల చేస్తూ, బీసీల పక్షాన సేవ చేస్తున్న అనేక వ్యక్తులను ఒక వేదిక పై తీసుకు వస్తున్న మాస పత్రిక ప్రదాన సంపాదకులు వంగాల బాలరాజు గౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, పలువురు ప్రము ఖులు పాల్గొన్నారు.

# మృతి చెందిన తాజా మాజీ సర్పంచ్ భర్త

## - కుటుంబానికి న్యాయం చేయాలి

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వీ యాదయ్య గౌడ్**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 8:**
మంగళ వారం నాడు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వీయాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమ0 నిర్వహించారు అనంతరం తాజా మాజీ సర్పంచులు గన్ పార్క్ దగ్గర మహబూబాద్ జిల్లా లో అప్పుల బాధతో మరణించిన తాజా మాజీ సర్పంచ్ గంగుల కౌసల్య భర్త కిషన్ నాయక్ మరణం పట్ల వారు తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తంచేశారు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు అలాగే ఆయన మృతి ప్రభుత్వం హత్య గా భావిస్తూ ప్రభుత్వ ఆర్థిక సహాయం ప్రకటించాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు, ఈ కార్య క్రమంలో పలువురు తాజా మాజీ సర్పంచుల సంఘం నాయకులు పాల్గొన్నారు,

# పేలుళ్ల కేసులో ఎన్ఐఎ ప్రత్యేక కృషి

- **తీర్పును స్వాగతించిన ప్రత్యేక లాయర్**

**హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):**



హైకోర్టు తీర్పుపై ఎన్ఐఏ స్పెషల్ పీపీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఈ కేసులో ఐదు మంది నిందితులను దోషులుగా గుర్తిస్తూ ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష విధించిందని తెలిపారు. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించిందన్నారు. కేసులో 150 మంది సాక్షులను న్యాయస్థానంలో స్టేట్‌మెంట్లు- ఇప్పించామని.. ఇందులో -టె-క్నికల్ ఎవిడెన్స్ , సాక్షుల స్టేట్‌మంట్‌లను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీంతో ఐదు మందికి ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష ఖరారు చేసిందన్నారు. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల ఘటనలో దాదాపు 17 మంది మృతి చెందగా.. 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ కేసుపై సుదీర్ఘంగా విచారణ జరిపిన ఎన్ఐఏ... 2016లో ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధించింది. ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ ఐదుగురిని దోషులుగా గుర్తిస్తూ ఉరిశిక్ష విధించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పుపై నిందితులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయడానికి 90 రోజులు ఉంటుందని.. ఈ 90 రోజుల్లో అప్పీల్‌కు వెళ్ళక పోతే డెత్ సెంటెన్స్‌ను అమలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ పాకిస్థాన్‌లో తలదాచు కున్నాడని తెలిపారు. శత్రుదేశం పాకిస్థాన్‌లో ఉండడం వలన రియాజ్ భత్కల్‌ను పట్టుకోవడం కష్టం అవుతోందన్నారు. ఎన్ఐఏ సమర్థవంతంగా విచారణ చేసి ఆధారాలు న్యాయస్థానం ముందు పెట్టామన్నారు. నిందితులు దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కంటే ముందే హయత్ నగర్‌లో ట్రయల్ బ్లాస్ట్ చేశారని తెలిపారు. తమ వాదనలకు ఏకీభవించి ఐదు మంది దోషులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందని విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు.

## మంచు ఫ్యామిలీలో మరోసారి విభేదాలు

● మంచు విష్ణుపై మనోజ్ ఫిర్యాదు

హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):
మరోసారి మంచు ఫ్యామిలీలో విభేదాలు భగ్గుమన్నాయి. మంచు ఫ్యామిలీలోని సభ్యులు మరోసారి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. మంగళవారం నార్సింగి పోలీస్ స్టేషన్‌లో సోదరుడు మంచు విష్ణుపై మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. తన కుమార్తె బర్త్ డే నేపథ్యంలో తన కుటుంబం రాజస్థాన్ వెళ్లిందని.. ఆ సమయంలో తన ఇల్లు ధ్వంసం చేశారని తన ఫిర్యాదులో మంచు మనోజ్ పేర్కొన్నారు. తాను ఇంట్లో లేని సమయంలో తన కారుతోపాటు వస్తువులను సైతం దొంగిలిం చాడని తెలిపారు. జల్‌పల్లిలోని ఇంటిలో సైతం 150 మంది చొరబడి విధ్వంసం సృష్టించారని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. తన ఇంటిలోని విలువైన వస్తువులతోపాటు కార్లను కూడా ఎత్తుకొని వెళ్లారని మంచు మనోజ్ స్పష్టం చేశారు. అయితే తన ఇంటి నుంచి చోరీ అయిన కార్లు విష్ణు కార్యాలయంలో లభ్యమైనాయని పేర్కొన్నారు. తన ఇంట్లోకి గోడలు దూకి వచ్చి కార్లను ఎత్తుకొని వెళ్లారని చెప్పారు. అంతేకాదు.. ముఖ్యమైన వస్తువులన్నింటిని పగల కొట్టి విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంట్లో జరుగుతోన్న పరిణామాలపై తండ్రి మోహన్ బాబుతో మాట్లాడేందుకు ప్రయత్నించానన్నారు. కానీ తన తండ్రి అందుబాటు-లోకి రాలేదన్నారు. ఈ కేసులో తనకు న్యాయం చేయమని పోలీసులను కలిసి విజ్ఞప్తి చేశానని మంచు మనోజ్ తెలిపారు.

## ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు

● అకీరా బర్త్‌డే రోజే ఇలా జరగడం విచారకరం

● కుమారుడికి గాయాలపై పవన్ వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):
సింగపూర్‌లోని స్కూల్‌లో అగ్ని ప్రమాదం కారణంగా కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలు కావడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలిసారి స్పందంచారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరకు పర్యటనలో ఉండగా తనకు ఫోన్ వచ్చిందని తెలిపారు. తన కుమారుడు మార్క్ శంకర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని వివరించారు. అయితే ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని తాను ఊహించలేదని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోదీ ఆరా తీశారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సహా ఈ ఘటనపై స్పందించిన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నా.. తర్వాత దాని తీవ్రత తెలిసింది. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. రాత్రి 9.30గంటలకు సింగపూర్ బయల్దేరుతాను. పొగపీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. ఈ ఘటన తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారు. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు.

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

● నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం




న్యూఢిల్లీ,ఏప్రిల్8( వెలుతురు):
వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ- వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు- ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా?

● హైకోర్టు తీర్పును స్వాగతించిన రాజాసింగ్

హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):



దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో దోషులకు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్ష విధించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో 12 ఏళ్ల తరువాత తీర్పు రావడం సంతోషకరమన్నారు. ఎన్ఐఏ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ బాంబ్ బ్లాస్ట్ కేసులో చనిపోయిన వారంతా పేద ప్రజలని తెలిపారు. ఒక మతానికి చెందిన వారంతా ఈ బ్లాస్టలకు పాల్పడ్డారని మండిపడ్డారు. చనిపోయిన వారిలో అన్ని మతాల వారు ఉన్నారన్నారు. జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా అని ప్రశ్నించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న యాసిన్ బాత్కాల్ ఇంకా దొరక లేదన్నారు. ఉరిశిక్ష కాకుండా ప్రజా కోర్ట్‌లో ఎన్‌కౌంటర్ చేయాలని ఎన్ఐఏ వారిని కోరుతున్నానని.. ఈ మేరకు వారు అనుమతి తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

# వలంటీర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)
అరకు,ఏప్రిల్8( వెలుతురు):
వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు- తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం.

మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్- కేటీఆర్‌లు తెలంగాణ రాజకీయ నటులు

(మొదటి పేజీ తరువాయి..)
ల్యాండ్‌గా చెప్పి సర్టిఫికెట్ ఇచ్చి వాటిలో భాగం పంచుకున్నారు. ఇందులో రూ.2,500 కోట్ల స్కాం దాగివుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై విచారణ జరిపిందేమీ లేదు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేటీఆర్ యువరాజులా చెలామణి అయ్యారు. గతంలో తారాచౌదరి వ్యవహారంలో ప్రముఖ నాయకుడి పేరు వచ్చింది. అప్పట్లో కేటీఆర్ దాన్ని పక్కకు పెట్టారు. అప్పట్లో ఉన్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మరి ఆ నాయకుడితో కేటీఆర్‌కు ఉన్న బంధమేంటో తెలియదు. ఆ కేసును పక్కకు నెట్టేలా కేటీఆర్ వ్యవహరించారు.ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. కేటీఆర్ ప్రతిపక్షంలో ఉన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలంటే... అందుకు రేవంత్ రెడ్డి అంగీక రించకుండా తమ ప్రభుత్వమే విచారణ జరిపిస్తామని చెబుతోంది. ఇప్పటివరకు ఈ కేసులో పూర్తి విచారణ జరగలేదని కాసం విమర్శించారు, డ్రగ్స్ కుంభకోణంలో కేటీఆర్ వెంట్రుకలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించి జైలుకు పంపిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిందేమీ లేదు. ఆ కేసు పక్కదారి పట్టింది.వీరి వ్యవహారం పత్రికలలోనే కుస్తీ పడుతూ.. చీకట్లో దోస్తానా చేస్తున్నట్లుంది. తెలంగాణలో వివిధ రకాల భూముల వ్యవహారాల్లో భాగస్వామ్యం పంచుకుంటూ దోచుకున్న వ్యవహారం కేటీఆర్ - రేవంత్ మధ్య జరిగింది. వీరిద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారనీ ఆరోపించారు ,అవినీతి కేసుల్లో కేటీఆర్‌ను జైలుకు పంపకుండా ఆపుతున్నది రేవంత్ రెడ్డే. డీలిమిటేషన్ అంశంపై చెన్నైలో జరిగిన సమావేశానికి రేవంత్ - కేటీఆర్ చెట్టాపట్టాలేసుకుని వెళ్లారనీ కాసం విమర్శించారు , హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశంలో కేటీఆర్ - రేవంత్ కలసే తీర్మానంపై సంతకాలు పెట్టేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు ఇద్దరూ కలిసి మద్దతు తెలుపుతున్నారనీ కాసం విమర్శించారు.

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కాపాడేందుకు కేటీఆర్ విశ్వప్రయత్నం చేశారు. బీజేపీని ఓడించాలనే కుట్రతో బీఆర్ఎస్‌ను బరిలో దించలేదు.తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ తీరు మారలేదు.ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీయడానికి రేవంత్ - కేటీఆర్ లోపాయికార ఒప్పందం చేసుకున్నారు.రేవంత్ రెడ్డి - కేటీఆర్ రహస్య మైత్రి బట్టబయలవుతోందనీ వెంకటేశ్వర్లు ఆరోపించారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం విషయంలో. కంచె గచ్చిబౌలి 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టి రూ.10,000 కోట్లు రుణంగా తీసుకొచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఈ విషయం ఇటీవల పత్రికల్లోనూ వచ్చింది. ఇప్పటివరకు కంచె గచ్చిబౌలి భూములను ఏం చేయలేదని తప్పించుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. రూ.10,000 కోట్లు రుణంగా తీసుకున్నందుకు ఒక మధ్యవర్తికి రూ.100 కోట్లు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలనీ కాసం డిమాండ్ చేశారు ,ఇదే భూమిని తీసుకోవాల్సినప్పుడు ముందుగానే పౌరసంఘాలతో, విద్యార్థులు, మేధావులతో ఎందుకు చర్చించలేదు? హైదరాబాద్ చుట్టూ ఉన్న విలువైన భూములను కేటీఆర్ - కేసీఆర్ దోచుకుంటున్నారంటూ గతంలో పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు.ం

మరి ఈరోజు వాళ్లు దోచుకున్న భూముల నుంచి ఒక్క ఎకరమైనా స్వాధీనం చేసుకుని ప్రజాప్రయోజనాల కోసం, గడి, బడి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించారా? గత పదేళ్లలో జరిగిన భూ లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు కంచె గచ్చిబౌలి భూముల విషయంలోనూ సీబీఐ విచారణ జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది,తెలంగాణ భూములను అప్పనంగా అమ్ముకుని దోచుకున్నది కేటీఆర్ - రేవంత్ రెడ్డి లే. ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. వీరిద్దరూ ఒకరినొకరు కాపాడుకునే ఒప్పందాన్ని ప్రజలు గమనిస్తున్నారు. రేవంత్ - కేటీఆర్ తోడుదొంగలు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి, తెలంగాణ భూములను అమ్మి రియల్ ఎస్టేట్ కేంద్రంగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు.భవిష్యత్ తరాలకు భూములేమీ మిగలకుండా అన్యాయం చేస్తే, ద్రోహులుగా మిగిలిపోక తప్పదు.గత పదేళ్లుగా జరిగిన అన్ని భూ లావాదేవీలపై వెంటనే విచారణ జరిపించి, తెలంగాణ ప్రజల భూములను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ డిమాండ్ చేస్తోందనీ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు,

# దేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసిల పట్ల వివక్ష

●బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం

● పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి

● ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్




హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):
దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకున్నారు, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరిని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈడబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్ వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలను వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అవేదయితం కాంగ్రెస్ నేతలతో తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైంది, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని ఆరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని,ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటు-పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.



## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

- బిల్లులు తొక్కిపెట్టడం పట్ల తీవ్ర అసహనం
- బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన
- తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట



**న్యూఢిల్లీ,ఏప్రిల్8( వెలుతురు):**
తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు– తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

## వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




**హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):**
దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024–25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు– తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు–బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## మార్క్ శంకర్‌కు గాయాలు

- క్షేమంగానే ఉన్నాడంటూ స్పందించిన చిరంజీవి

**హైదరాబాద్,ఏప్రిల్8( వెలుతురు):**
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయాలపాలయ్యాడు.. అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రిలో చేర్చారు.. సింగపూర్‌లో జరిగిన ఈ ఘటనతో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసేన శ్రేణులు ఆందోళనలో ఉండగా.. పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు.. 8 ఏళ్ల మార్క్ శంకర్ ప్రస్తుతం బాగానే ఉన్నాడని తెలిపారు.. మార్క్ శంకర్ కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయని చిరంజీవి తెలిపారు. సింగపూఖలోని రివర్‌వాలీ ప్రాంతంలో వున్న టొమోటో కుకింగ్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు .. చిన్న పిల్లలకు వంటల పాఠాలు చెప్పే స్కూల్‌గా పాపులర్ అయ్యింది టొమోటో కుకింగ్ స్కూల్.. అయితే, ఉదయం ఈ స్కూల్‌లో ప్రమాదం చోటు– చేసుకుంది.. అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌తో పాటు మరో 14 మంది చిన్నారులు, నలుగురు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు.. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఇక, మన్యం పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన పర్యటనను కుదించుకుని.. హుటాహుటిన విశాఖపట్నం నుంచి సింగపూర్ బయల్దేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు..



# రాప్తాడుకు జగన్ రాక

- భారీ బందోబస్తుతో టెన్షన్



**అనంతపురం,ఏప్రిల్8( వెలుతురు):**
రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వైపు దూసుకుని వచ్చారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త లింగమయ్య ఇటీవల హత్యకు గురయ్యారు. అయితే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి వచ్చారు. ముందుగా ఆయన కుంటిమద్ది గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు వీరంగం సృష్టించారు. పోలీసులు అడ్డుకుంటున్నా ఆగకుండా ఒక్కసారిగా హెలికాప్టర్ వైపు దూసుకెళ్లారు. అడ్డుకోబోయిన సీఐపైనా దాడికి తెగబడ్డారు. అనంతరం హెలికాప్టర్‌పై పడి విండ్ షీల్డ్ పగలకొట్టారు. ఫ్యాన్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పడిపోవడంతో పైలట్ అలర్ట్ అయ్యారు. వైసీపీ కార్యకర్తల నుంచి కాపాడుకునేందుకు పైలట్ వెంటనే టేక్ ఆఫ్ చేశారు. అక్కడ్నుంచి నేరుగా బెంగళూరు వెళ్లిపోయారు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం జగన్ రోడ్డుమార్గాన బెంగళూరుకు బయలుదేరారు. ఇకపోతే రాప్తాడు నియోజకవర్గంలో కాకరేపుతోంది.. లింగమయ్య హత్య ఈ ఘటన రాప్తాడు నియోజకవర్గంలో పొలిటికల్ హీట్‌ను పెంచింది.. ఈ హత్యపై రాజకీయ విమర్శలు లేకపోలేదు. నిందితులు రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత దగ్గరి బంధువులు అనే ఆరోపణలు చేస్తున్నారు వైసీపీ నేతలు.. అందుకే లింగమయ్య అంత్యక్రియలకు ఎవరినీ అనుమతించకుండా పోలీసులను పెట్టారని మండిపడ్డారు.. మరోవైపు.. బాధిత కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. నేరుగా వారి ఇంటికే వెళ్లి పరామర్శించారు.. జగన్ పర్యటనను టీ–డీపీ శ్రేణులు.. లేదా కూటమికి చెందిన పార్టీల శ్రేణులు అడ్డుకునే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో.. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు.. మొత్తంగా వైఎస్ జగన్ పర్యటన.. రాప్తాడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టిస్తోంది..

## పరామర్శకు వచ్చారా..ఎన్నికల ప్రచారానికా

### జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు

**శ్రీసత్యసాయి,ఏప్రిల్8( వెలుతురు):**
రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్ పరామర్శకు వచ్చారా.. ఎన్నికల ప్రచారానికి వచ్చారా అంటూ ఫైర్ అయ్యారు. చావు ఇంటికి వచ్చి జేజేలు కొట్టించుకుంటున్నారని మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వాళ్లు ఆ కుటుంబాన్ని చూసి నవ్వుతున్నారన్నారు. 'నువ్వు నవ్వుతున్నావో.. ఏడుస్తున్నావో అర్థం కావడం లేదు. మేము అనుకుని ఉంటే జగన్ ఇక్కడ అడుగు కూడా పెట్టలేడు. నన్ను, నా కుమారున్ని టార్గెట్ చేయడానికే జగన్ వచ్చాడు. ఆరోజు పులివెందులకు వెళ్తే నా భర్త పరిటాల రవిని అడ్డుకున్నావ్. ఈ రోజు మళ్లీ నన్ను నా కొడుకుని టార్గెట్ చేశావ్' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మాట్లాడినవన్నీ పచ్చి అబద్ధాలన్నారు. ప్రకాష్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను జగన్ చదువుతున్నారని విమర్శించారు. పరీక్షల్లో కాపీ కొట్టినట్టుగా పేపర్లు చూసి చదువుతున్నారని వ్యాఖ్యలు చేశారు. పాపిరెడ్డిపల్లిలో అనుకోకుండా ఒక సంఘటన జరిగిందని.. కానీ దాన్ని కొడవండ్లు, మారుణాయుధాలు అంటున్నారన్నారు.



అలాంటివి పులివెందులలోని బాత్ రూముల్లో చంపేందుకు ఉపయోగిస్తారంటూ ఎద్దేవా చేశారు. గ్రామాల్లోకి వచ్చి చిచ్చు పెట్టాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. జగన్ చిన్నాన్ని చంపితే న్యాయం చేయమని చెల్లలు సునీత అడిగిందని.. చెల్లలుకు న్యాయం చేయలేని జగన్ ఇక్కడికొచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. తల్లి, చెల్లెళ్లకు న్యాయం చేయలేని జగన్.. లింగమయ్య కుటు–ంబానికి ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. మాజీ సీఎంగా ఉండి ఎస్ఐ గురించి నీచంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పోలీసులను గుడ్డలూడదీస్తానని చెబుతున్నారని.. జిల్లా ఎస్పీతో పాటు– పోలీసులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. మేము భగవద్గీత మీద ప్రమాణం చేసి చెబుతాము' అంటూ సవాల్ విసిరారు. జగన్ పర్యటనను పోలీసులు, టీడీపీ వాళ్లు ఎక్కడా అడ్డుకోలేదన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యల మీద కచ్చితంగా పోలీసులు స్పందించాలన్నారు. ఎంపీపీ ఎన్నికల గెలుచుకోలేక తోపు జీరో అయ్యాడని.. ఆ జీరో మాటలు విని ఇంత దూరం జగన్ వచ్చారంటూ ఎమ్మెల్యే పరిటాల సునీత వ్యాఖ్యలు చేశారు.

## శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు



- 71శాతం పనులు పూర్తి కావచ్చాయి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**విజయనగరం,ఏప్రిల్8( వెలుతురు):**
భోగాపురం ఎయిర్ పోర్ట్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97శాతం, ట్యాక్సీ వే 92శాతం,–టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకు వచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల ఎగిరిన విమానాలు తమ శాఖకకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటు–లోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

## భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

- బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్



**జనగామ,ఏప్రిల్8( వెలుతురు):**
భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు. భూ కబ్జాలను నిరూపించాలని సవాల్ చేశారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా అని కడియం శ్రీహరి అన్నారు. తన విమర్శలను తట్టుకోలేక ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరేమిటో ప్రజలకు బాగా తెలుసుని అన్నారు.

## పవన్ తనయుడికి ప్రమాదం

- త్వరగా కోలుకోవాలని ఆశించిన జగన్, రోజా



**అమరావతి,ఏప్రిల్8( వెలుతురు):**
డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయాలపాలయ్యాడు.. మరోవైపు.. ఈ ఘటనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్, మాజీ మంత్రి ఆర్కే రోజా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.. ఈ ప్రమాదంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన వైఎస్ జగన్.. సింగపూర్ లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో డిప్యూటీ–సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. క్లిష్ట సమయంలో భగవంతుడు ఆయన కుటుంబానికి అండగా ఉండాలని కోరుకున్నారు.. మార్క్ శంకర్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు– ట్వీట్ చేశారు.. మాజీ మంత్రి ఆర్కే రోజా స్పందిస్తూ.. పవన్ కల్యాణ్ చిన్నబాబు మార్క్ శంకర్ ప్రమాద వార్త నా మనసును ఎంతో కలచివేసింది. ఆ చిన్నారి త్వరగా కోలుకొని, దీర్ఘాయుష్, ఆరోగ్యంతో కుటుంబంతో కలసి ఆనందంగా గడపాలని భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అని పేర్కొన్నారు..

## క్యాన్సర్‌పై దుష్ప్రచారం

- మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ



**విజయవాడ,ఏప్రిల్8( వెలుతురు):**
బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కేసులు కలకలం సృష్టించాయి.. వైద్య ఆరోగ్యశాఖ పూర్తిస్థాయిలో రంగంలోకి దిగి.. టెస్ట్‌లు సైతం చేస్తున్నారు.. అయితే, సిట్టింగ్ ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు.. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అత్యుత్సాహం బలభద్రపురం గ్రామానికి శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గ్రాసిమ్ నుండి ముడుపుల కోసమే అసెంబ్లీ వేదికగా క్యాన్సర్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.. గ్రాసిమ్ ఇండస్ట్రీ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ముందే ప్రైవేట్ సంస్థలతో సర్వేలు చేయించి అప్పుడు అసెంబ్లీలో క్యాన్సర్ విషయం ప్రస్తావిస్తే బాగుండేదని అన్నారు. అలా కాకుండా బలభద్రపురంలో నేను 200 మంది పైగా క్యాన్సర్ బాధిత కుటుంబాలను పరామర్శించానని చెప్పడంలో నిజం ఎంత ఉందో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికే తెలుసునని వ్యాఖ్యానించారు.

# మియాపూర్‌లో లారీ బీభత్సం

- పోలీసులపైకి దూసుకొచ్చిన లారీ
- ప్రమాదంలో హోంగార్డు మృతి



**హైదరాబాద్,ఏప్రిల్9( వెలుతురు):**

మియాపూర్ (ఃఉాశూషస) మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో ఉన్న ముగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లపైకి లారీ దూసుకెళ్లింది. దీంతో ఒకరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్నారు. అదే సమయంలో కూకట్‌పల్లి భరత్ నగర్‌లో బియ్యం బస్తాలను అన్‌లోడ్ చేసిన ఓ లారీ.. మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్‌ను ఢీకొట్టింది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పడింది. దీంతో హోంగార్డు మృతి చెందాడు. లారీ దూసుకు రావడంతో ట్రాఫిక్ విధుల్లో ఉన్న రాజవర్ధన్, వికేందర్, సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందాడు. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి

- సిఎం చంద్రబాబు సహా ప్రముఖుల సందేశం



**అమరావతి,ఏప్రిల్8( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లు స్పందించారు. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ఆందోళన కలిగించిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాబు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు– పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. మార్క్ శంకర్ గాయపడడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కెటిఆర్ తన ట్విట్టర్ పేర్కొన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని బండి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు పేర్కొన్నారు.

# బీజేపీ బాస్ గా డీకే అరుణ..?

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ( వెలుతురు)**



బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురళీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట.దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు అయితేనే పార్టీని సమర్ధవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట . డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట.దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట. డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే మిగతా నేతలు ఎవరూ వ్యతిరేకించరన్న చర్చ సైతం రాష్ట్ర కార్యాలయంలో సాగుతోందంట.డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అంశంలో పార్టీ అంతర్గత అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా ఆమెకు కలిసి వస్తున్నాయట. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, అక్కడ నుంచి కాంగ్రెస్ కు చెక్ పెట్టి మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలవడం డీకే అరుణకు కలిసి వస్తుందట. కాంగ్రెస్ హెూల్డ్ లో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట.అనుకుంటే ఫ్లోర్ లీడర్ గా ఉన్న మహేశ్వర్ రెడ్డిని పక్కన పెట్టి బీజేపీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేగా ఉన్న పాయల్ శంకర్ ను నియమించే అవకాశాలు ఉన్నట్టు చర్చ సాగుతోంది. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం ద్వారా మహిళలను సైతం ఆకట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు చర్చ సాగుతోంది. మరి జాతీయ నాయకత్వం డీకే అరుణను అధ్యక్షురాలిగా నియమించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

- పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు
- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.
- రాప్తాడులోలింగమ్మ కుటుంబానికి జగన్ పరామర్శ



**అనంపతురం,ఏప్రిల్8( వెలుతురు):**

రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారాయి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు.. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.. ఏపీలో ఎక్కడా శాంతి భద్రతలు లేవు.. ఎన్నికలు జరిగిన 57 స్థానాల్లో టీడీపీకి బలం లేదు.. అయితే, చంద్రబాబు ఎన్ని ప్రలోభాలు పెట్టినా 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందన్నారు.. టీడీపీకి అనుకూలంగా లేదని 7 చోట్ల ఎన్నికలు వాయిదా వేయించారని ఫైర్ అయ్యారు.. రామగిరిలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలిచింది.. అయినా.. టీడీపీ నేతలు ఎంపీపీ కోసం ప్రయత్నించి విఫలం అయ్యారన్నారు.. ఈ ఘటన తర్వాత 20 మంది దాడి చేసి లింగమయ్యను హత్య చేశారని ఆవేదన వెలిబుచ్చారు.. లింగమయ్య హత్య కేసులో కేవలం ఇద్దరిపైనే కేసులు పెట్టారు.. మరి, ఎస్ఐ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు.. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర తీసుకుని కేసును బిల్డప్ చేశారు.. అసలు నిందితుల్ని వదిలేసి తూతూ మంత్రంగా ఇద్దరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు వైఎస్ జగన్.. పోలీసులే ఇష్టం వచ్చిన స్టేట్‌మెత్తం రాసుకొని.. చదువురాని లింగమయ్య భార్యతో వేలిముద్ర తీసుకున్నారని విమర్శించారు.. బేస్ బాల్ బ్యాట్‌తో కొట్టి చంపారు.. ఈ విషయాన్ని పోలీసులు ఎక్కడా ప్రస్తావించలేదు.. చిన్న కర్రలతో కొట్టారని.. కేసును తప్పుదారి పట్టించేలా రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సాక్షులను కూడా నిందితులకు సంబంధించిన వారిని తీసుకోవడం దారుణమైన విషయం అన్నారు.

# మళ్లా ఆగిన కేబినెట్ విస్తరణ...



**హైదరాబాద్, ఏప్రిల్ 8, ( వెలుతురు)**

రేపోమాపో తెలంగాణ కేబినెట్ విస్తరణ విస్తరణ జరగబోతోందన్న ప్రచారం ఊపందుకున్న వేళ.. అదంతా ఉత్తిదేనన్న కొత్త ప్రచారం తెరమీదకొచ్చింది.నిజానికి పదిరోజుల ముందే.. మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం ఫైనల్ అయిపోయిందనే ముచ్చట రాజకీయవర్గాల్లో బలంగా వినిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులతో సమావేశమైన రాహుల్‌గాంధీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారనీ, ఎప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనీ.. హస్తం నేతలే లీకులిచ్చారు. కానీ, ఆ తేదీ దాటిపోయినా.. కేబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి నిర్ణయమూ రాలేదు.. ప్రస్తుతం తెలంగాణ మంత్రిమండలిలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ, ఆశావహుల సంఖ్య మాత్రం అరవై ఆరుకు మించి ఉండొచ్చు. పార్టీ పెద్దలు ఎంత ప్రయత్నించినా.. జిల్లా ,సామాజిక సమీకరణలు ఎంత బేరీజు వేసుకున్నా.. అంతమందిని ఈ ఆరుపదవుల్లో సర్దేయడం అంత వీజీ కాదు. అందుకే, విస్తరణ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కేబినెట్‌లో స్థానం కోసం కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎక్కువగా పోటీ ఉంది. పరిస్థితి చూస్తుంటే.. ఆరు పదవుల్లో ఒకటి మాత్రమే రెడ్డి నేతకు ఇచ్చే అవకాశం ఉందట. దీంతో, ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ హైకమాండ్ ఉందట. నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డిలు.. బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో వీరిలో ఎవరికి ఇచ్చినా మిగితావారి అసంతృప్తిని కంట్రోల్ చేయడం కష్టసాధ్యమైన విషయం. అందుకే విస్తరణవైపు జాగ్రత్తగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ హైకమాండ్.కేబినెట్‌లో సామాజిక సమతుల్యత అనే అంశం.. ఇప్పుడు కీలకంగా మారింది. బీసీ,ఎస్సీ, ఎస్టీ సాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు.. ఎవరికివారుగా హైకమాండ్‌కు లేఖలు రాస్తుండటం.. మంత్రివర్గ విస్తరణను మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లపేర్లు బీసీ సామాజిక వర్గంనుంచి పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతుండగా.. మాదిగ, లంబాడా ఎమ్మెల్యేలు తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ.. మూకుమ్మడిగా కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖలు రాశారు. ప్రాంతాలవారీగా విడిపోయిన నేతలు.. తమకు అవకాశం ఇవ్వాలంటూ ఢిల్లీవెళ్లి మరీ విజ్ఞాపనలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ హైదరాబాద్, రంగారెడ్డి నేతలకు కేబినెట్‌లో చోటు ఇవ్వలేదనీ.. ఈదఫా అవకాశం కల్పించాలనీ.. ఖర్గేను కలిసి మరీ విజ్ఞప్తి చేశారు ఆ ప్రాంత ఎమ్మెల్యేలు. ఓవైపు లేఖలు.. మరోవైపు విజ్ఞప్తులు.. ఇంకోవైపు సామాజిక లెక్కలు.. అంతకంతకూ పెరిగిపోతున్న ఆశావహులు.. వెరసి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదన్న ముచ్చట వినిపిస్తోంది. అందుకే, కేబినెట్ విస్తరణను మరోసారి వాయిదా వేసినట్టు ప్రచారం జరుగుతోంది.మంత్రివర్గ విస్తరణపై జరుగుతున్న హడావుడి అంతా ఒకెత్తయితే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ మరో ఎత్తు అన్నట్టుగా మారింది. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేసిన ఈ సీనియర్ నేత.. నల్గొండ జిల్లాకు మూడో మంత్రి పదవి విషయంలో ఏవిధంగానూ స్పందించకపోవడం ఆసక్తిరేపుతోంది. దీంతో, ఆ జిల్లానుంచి భారీ స్థాయిలో ఉన్న ఆశావహుల్లో ఆందోళన మొదలైందట. ఇప్పటికే ఆ జిల్లా నుంచి రాజగోపాల్‌రెడ్డి, అద్దంకి దయాకర్, పద్మావతి, శంకర్ నాయక్, బాలూనాయక్.. ఈ రేసులో ఉన్నారు. విస్తరణలో ఒక రెడ్డినేతకు అవకాశం ఇస్తామంటూ ఇటీవల రాష్ట్రనేతలకు చెప్పిన హైకమాండ్ పెద్దలు.. ఎవరికివ్వాలో తేల్చిచెప్పాలని అడిగారట. రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయగా.. కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మళ్లీ మాట్లాడుదామంటూ.. మీటింగ్‌ను ముగించారంట పెద్దలు ఉమ్మడి వరంగల్ నుంచి దొంతి మాధవ రెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పట్టుబడుతుండగా , దొంతి మాధవరెడ్డి కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారట. ఇలా ఎవరికివారు చేస్తున్న ప్రయత్నాలతో.. హైకమాండ్ కన్ఫ్యూజన్‌లో పడిపోయినట్టు తెలుస్తోంది. వేసుకున్న లెక్కలేవీ వర్కవుట్ కాకపోవడంతో.. ఎప్పటికప్పుడు నేడే విడదుల అనడం తప్ప.. కేబినెట్ విస్తరణ మాత్రం కార్యరూపం దాల్చేలా కనిపించడం లేదు. మరి ఈ ఎపిసోడ్‌ను ఏఐసీసీ పెద్దలు ఎన్నాళ్లు సాగదీస్తారన్నదే ఇప్పుడు.. పొలిటికల్ సస్పెన్స్‌గా మారింది.

# తమిళనాడే లక్ష్యంగా కమల దళం

**చెన్నై, ఏప్రిల్ 8, (వెలుతురు)**

దక్షిణాదిలో పాగా వేసేందుకు స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందులో భాగంగానే తమిళనాడులో గత కొన్నిరోజులుగా పొలిటికల్ డ్రామాకు తెరతీస్తోంది. తమిళనాడులో పాతమిత్రుడితో కలిసి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది బీజేపీ.తమిళనాడులో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే కాంగ్రెస్ సహా మిత్ర పక్షాలు కలిసి ఈసారి కూడా కూటమిగా బరిలోకి వెళ్ళాలని భావిస్తోంది. ఇక నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి తాను ఒంటరిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ముందుగా ఏఐడీఎంకేతో కలిసి పోటీ చేసి అధికార భాగస్వామ్యంతో డిప్యూటీ సీఎంగా ఉండేలా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి.. ఏపీలో టీడీపీ-జనసేన ఫార్ములా లోనే విజయ్ కూడా రాజకీయాల్లో తన ప్రయత్నాలను మొదలు పెడతారని జోరుగా చర్చ జరిగింది. అధికార %ణవీఖ%ను గద్దెదించేందుకు పక్కా ప్రణాళికతో వెళ్తోంది.తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా మారింది.. అధికార డిఎంకె ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.. అందుకు గట్టి ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి వెళ్తేనే అది సాధ్యమని విశ్లేషకులు చెబుతుంటే.. విపక్షాల వ్యూహాలను డిఎంకె మాత్రం ఏ మాత్రం లెక్క చేయడంలేదు. బీజేపీ ఈసారి దక్షిణాన కొట్టి తీరాలన్న కసితో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. అలా బీజేపీ వేస్తున్న ఎత్తులకు డీఎంకే ఎత్తుకు పైఎత్తు వేస్తూ.. జనంలో సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ ప్రతిపక్షాలకు ఎక్కడా అందడం లేదు.తమిళనాడులో పాగా వేయాలన్న ప్రయత్నాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ వ్యూహంతో ముందుకు వెళు తోంది. అయితే ఎక్కడో తేడాగా ఉందన్న చర్చ జరుగుతోంది. పొత్తు కోసం ఏఐడీఎంకే నుంచి దూరమైన అందరినీ కలిపేలా బీజేపీ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. పొత్తులను సెట్ చేయడం.. మాజీ ముఖ్యమంత్రులు ఓ పన్నీర్ సెల్వం, పళనిస్వామి, శశికళను కలిపి బీజేపీ చేస్తున్న కూటమి ప్రయత్నాలకు ఏఐడీఎంకే షరతులు పెడుతోంది. అలా పెట్టె షరతుల్లో కొన్ని విషయాల్లో తగ్గుతున్నా మరి కొన్ని అంశాల్లో బీజేపీ ఏమాత్రం తగ్గడం లేదు.తమిళనాడులో ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే సహా మరి కొన్ని పార్టీలను కలిపి కూటమిగా ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలని బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్ల వరకు రాష్ట్రంలో డీఎంకేతో సమానంగా బలమైన పార్టీగా ఉన్న ఏఐడీఎంకేలో చీలికతో కాస్త బలహీన పడింది. గతంలో జయలలిత జైలుకెళ్లిన సందర్భంలో నమ్మినబంటుగా ఉన్న ఓ పన్నీరు సెల్వం పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జయలలిత నచ్చలి శశికళ కూడా పార్టీకి దూరమైంది. మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి పార్టీని లీడ్ చేస్తున్నారు. మునుపటిల పార్టీకి బాగుండాలంటే ఈ ముగ్గురు కలవాల్సిన అవసరం ఉందని భావించిన బీజేపీ అందర్నీ కలిపే ప్రయత్నం మొదలుపెట్టింది.ఇటీవల పొత్తుల విషయంపై చర్చించేందుకు ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి ఢిల్లీ వెళ్లి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలను కలిశారు. అయితే ఆ సమయంలో బీజేపీకి ఏఐడీఎంకే తరఫున పళని స్వామి కొన్ని షరతలు పెట్టినట్టు తెలుస్తోంది. అందులో ముఖ్యమైనది తమిళనాడు బీజేపీ చీఫ్ గా ఉన్న అన్నమలైను ఆ బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని విధించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల అన్నమలై పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఏఐడీఎంకే పార్టీలోకి పన్నీరు సెల్వం మళ్లీ తీసుకొచ్చే ప్రతిపాదనను కూడా ఆయన విభేదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పొత్తుల విషయమై మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రులు ఈపీఎస్-ఓపిఎస్ ఇద్దరికీ వేరువేరుగా మోదీ అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయింది. ఓపిఎస్‌కూ కూడా అపాయింట్‌మెంట్ దక్కడం పట్ల ఈపిఎస్ కినుక వహించినట్టు తెలుస్తోంది. అందుకే ప్రధానిని కలిసి ఆలోచనను విరమించుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు ప్రకటన వచ్చింది. ఎలాంటి రాజకీయ సమావేశాలు భేటీలు లేవని ఓపిఎస్ అపాయింట్‌మెంట్ కూడా రద్దు చేసినట్టు తెలుస్తోంది.ఇటీవల తమిళనాడు చీఫ్ పదవికి రాజీనామా చేసిన అన్నమలై కూడా ఒకంత అసంతృప్తితో ఉన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంలో అధ్యక్ష పదవి అనేది నాకు ఉల్లిపాయతో సమానం అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. ఓపిఎస్- టిటివి దినకర్, శశికళ పళని స్వామి అందరిని కలపాలని బీజేపీ ప్రయత్నాలకు ఈపీఎస్ సుముఖంగా లేరన్నది తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. వీటన్నింటిపై బ్యాక్ గ్రౌండ్‌లో అన్ని వర్కవుట్ చేసుకున్నాక పొత్తులపై ముందుకు వెళ్లాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే మోదీ పర్యటనలు షెడ్యూల్ మార్పులు చేసి పొలిటికల్ మీటింగ్స్ అన్ని రద్దు చేసినట్లు తెలుస్తోంది. వచ్చే రెండు మూడు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు నియామకం అయ్యాక అన్ని పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత పొత్తుల విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ.

cinema

# అల్లు అర్జున్ బర్త్‌డే స్పెషల్

## అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా

### స్పెషల్ వీడియో విడుదల చేసిన మేకర్స్



అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా చేయనున్నట్లు అధికారికంగా వెల్లడైంది. సన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థపై ఇది రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఆయనకు విషెస్ చెప్పింది. మొత్తంగా అల్లు అర్జున్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పారు. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్పెషల్ వీడియోను విడుదల చేశారు. పుష్ప' సినిమాతో నేషనల్ అవార్డు అందుకొని అల్లు అర్జున్ ట్రెండ్ సెట్ చేశారు. దీని రెండో భాగం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బన్నీ తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. హిట్ దర్శకుడు అట్లీతో ఓ సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని ఖరారు చేస్తూ సన్ పిక్చర్స్ పోస్ట్ పెట్టింది. ఈ ప్రాజెక్ట్ వివరాలు పంచుకుంటూ ఓ వీడియో విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు వీడియోలో చూపించారు. అభిమానుల ఊహలకు అందని రీతిలో ఈ సినిమా ఉండనుందని తెలిపారు. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించ నున్నారు. దీని కోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను సంప్రదించారు. హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ నిపుణులు మాట్లాడుతూ.. ఇప్పటివరకూ ఇలాంటి స్క్రిప్ట్ ఇప్పటివరకూ చూడలే మొదట అల్లు అర్జున్ ,అట్లీ, నిర్మాత కళానిధి మారన్ కలిసి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు చూపించిన మేకర్స్.. ప్రీ ప్రొడక్షన్ పనుల కోసం లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను సంప్రదించినట్లు చూపించారు. ఇందులోనే అల్లు అర్జున్‌కు స్క్రీన్ టెస్ట్ చేసిన చేయగా.. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ చూస్తుంటే.. గ్రాఫిక్స్ ప్రధాన పాత్ర పోషించబోతున్నట్లు తెలుస్తుంది.

# గంగోత్రితో అరంగేట్రం...అప్పుడే విమర్శలు

## నట విశ్వరూపంతో పుష్పగా రైజింగ్



ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టిన రోజు. 'గంగోత్రి' సినిమాలో హీరోగా.. మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడిగా ఎంట్రీ ఇచ్చాడు బన్నీ. ఇక ఆ సినిమా సక్సెస్ అయినప్పటికి ఇతను హీరో ఏంటి? అసలు హీరో మేటీరియలే కాదు అని చాలా మంది విమర్శించారు. కానీ ఆ విమర్శలను అల్లు అర్జున్ ఛాలెంజ్‌గా తీసుకుని తనలోని లోపాల్ని సరిదిద్దుకుని ఆ తరువాత వరుస సినిమాలు తీశాడు. కట్ చేస్తే 'పుష్ప' తో తన సత్తా చూపించాడు బన్నీ. ఇప్పుడు రెండు వేల కోట్ల హీరోగా అల్లు అర్జున్ తన బ్రాండ్‌ను కేవలం ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా స్థిర పడేలా చేశాడు. సక్సెస్ అనేది ఎప్పుడు, ఎక్కడ.. ఏ రూపంలో వస్తుందో తెలియదు. కానీ ప్రయత్నం మాత్రం ఆపకూడదు . ఇక్కడ బన్నీ కూడా అదే చేశాడు. తన కెరీర్ లో 'బద్రీనాథ్', 'వరుడు' వంటి చిత్రాలు మినిమం స్థాయిలో కూడా ఆడలేదు. అలా గడ్డు కాలం నడుస్తున్న టైంలోనే త్రివిక్రమ్‌తో చేసిన జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి చిత్రాలు మళ్లీ బన్నీని ట్రాక్‌లోకి తీసుకొచ్చాయి. తిరిగి 'డీజే', 'సరైనోడు' అంటూ మధ్యలో మాస్ హిట్లు బన్నీ ఖాతాలో పడ్డాయి. 'రేసు గుర్రం' తో బన్నీ అందరినీ ఆశ్చర్య పరిచడాడు. అలా అక్కడి నుంచి బన్నీ రెంజ్ మారింది. దీంతో ఎలా అయిన తన మార్కెట్ నేషనల్, ఇంటర్నేషనల్ మార్కెట్‌ను కొల్లగొట్టేలనే సంకల్పంతో సుకుమార్‌తో ప్రయాణం స్టార్ట్ చేశాడు. వీరిద్దరి కాంబోలో 'పుష్ప' అనే ప్రభంజనం పుట్టింది. పుష్ప 1 కి కొన్ని కష్టాలు తప్పనప్పటికి.. రెండో పార్ట్ తో మాత్రం బన్నీ అదరగొట్టేశారు. ఊహించని విధంగా రెండు వేల కోట్లు– రాబట్టాడు. అలా కెరీర్ బిగినింగ్ ఎన్నో విమర్శలు అందుకున్న బన్నీ తెలుగు చిత్ర సీమలో ఇంతవరకు ఎవ్వరికీ సాధ్యం కానీ నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డుని సాధించాడు. అలా బన్నీ జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు పొందడం టాలీవుడ్ కి ఎంతో గర్వకారణం.


# భార్యే పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసిన అల్లు అర్జున్

### విషెస్ చెప్పిన నందమూరి హీరో ఎన్టీఆర్



పుష్ప 2 ది రూల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నేషనల్ అవార్డు విన్నర్ అల్లు అర్జున్ తన 43వ పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్నాడు. ఈ క్రమంలోనే ఆయనకు అభిమానులతో పాటు సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా బన్నీ భార్య స్నేహారెడ్డి కూడా అల్లు అర్జున్ బర్త్‌డేకి సంబంధించిన ఫొటోలను పంచుకుంది. ఫ్యామిలీతో కలిసి అల్లు అర్జున్ కేక్ కట్ చేస్తున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ కూడా అల్లు అర్జున్‌కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా బావ అంటూ ప్రత్యేక పోస్ట్ పెట్టాడు. జన్మదిన శు భాకాంక్షలు అల్లు అర్జున్ బావ. ఈ సంవత్సరం నీకు మరింత శక్తి, ప్రేమతో పాటు మరిన్ని విజయాలు తీసుకురావాలని కోరుకుంటున్నానంటూ ఎన్టీఆర్ రాసుకోచ్చాడు. దీనిపై స్పందించిన అల్లు అర్జున్.. బావ.. నీ అందమైన శుభాకాంక్షలకు చాలా ధన్యవాదాలు. నీకు మరింత ప్రేమ, శక్తి కలగాలని కోరుకుంటున్నానంటూ బన్నీ రాసుకోచ్చాడు.

# గర్ల్ ఫ్రెండ్ అంటూ ఎవరూ లేరు



### శ్రీలీలతో అఫైర్‌పై ఆర్యన్ కార్తీక్ పరోక్ష సంకేతం

ప్రేమించుకోవడం విడిపోవడం, డేటింగ్ చేయడం, అన్ని కుదిరితే పెళ్ళి చేసుకోవడం సినీ ఇండస్ట్రీలో కామన్. ఇక, హీరో, హీరోయిన్‌లు కలిసి ఓ రెండు సార్లు బయట కనిపించారు అంటే చాలు.. పుకార్లు స్టార్ట్ అవుతాయి.. వాళ్లు ఏ పని మీద మీట్ అయ్యారు అనేది పక్కన పెడితే.. ఇష్టం వచ్చినట్లు ఊహించు కుంటారు. వీటిపై కొందరు రియాక్ట్ అవుతారు మరి కొందరు అస్సలు పట్టించుకోరు. కాగా, ప్రస్తుతం బాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా హీరో కార్తిక్, నటి శ్రీ లీలతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే, అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ షూటింగ్ సమయంలో కార్తిక్– శ్రీ లీల మధ్య మంచి పరిచయం ఏర్పడింది.. ప్రస్తుతం వీరిద్దరూ డేటింగ్ లో



ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై వీరిద్దరూ ఎక్కడా కూడా స్పందించలేదు. తాజాగా ఓ హిందీ ఛానల్ తో ముచ్చటించి కార్తిక్ ' ఇండస్ట్రీలో నేను ఒక్కడినేనా.. ఇంకా చాలా మంది ఉన్నారు.. వారి గురించి ఎవరూ ఇలాంటివి రాయరు.. నా గురించి మాత్రమే అందరూ పిచ్చి వార్తలు రాస్తుంటారు అని మండిపడ్డారు. ఇక, ఇక్కడ నన్ను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరు అని కార్తిక్ ఆర్యన్ అన్నాడు. బాగా వినండి అందరికీ చెబుతున్నా.. ఇండస్ట్రీలో నాకు సినీ బ్యాగ్రౌండ్ లేదు, సోదరులు, స్నేహితులు, గర్ల్ ఫ్రెండ్ ఎవరు లేరని తేల్చి చెప్పాడు. వీటిని నిరూపించుకోవాల్సిన అవసరం నాకు లేదు.. ఎందుకంటే ఇలాంటి అబద్ధపు పుకార్లు పుట్టించే వారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అంటూ పరోక్షంగా శ్రీ లీలతో డేటింగ్ మ్యాటర్ కి ఫుల్‌స్టాప్ పెట్టాడు కార్తిక్ ఆర్యన్.

# సుహానా ఖాన్‌కు తల్లి పాత్రలో దీపిక

బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పుతోన్న దీపికా పదుకొణె తల్లి పాత్రలో దర్శనమివ్వ బోతోంది. . 2007లో 'ఓం శాంతి ఓం' చిత్రంతో ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే తన అందం నటనతో హిందీ ప్రేక్షకులను కట్టిపడేసింది. తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ అనతి కాలంలోనే టాలెంట్ తో కోట్లల్లో అభిమానులను సంపాదించుకుంది. అంతేకాదు బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటు–న్న హీరోయిన్ కూడా దీపికనే. తాజాగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్న దీపిక చివరగా తెలుగులో 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో నటించి దక్షిణాది ఆడియెన్స్‌ను కూడా ఫిదా చేసింది. అయితే ఇలాంటి స్టార్ హీరోయిన్ తాజా సమాచారం ప్రకారం తల్లి పాత్రలో నటించబోతుందట.. బాలీవుడ్ హిట్ జోడీల్లో షారుక్ ఖాన్, దీపికా పదుకొణెల జంట ముందు వరుసలో ఉంటు–ంది. వీరిద్దరి కాంబినేషన్ వచ్చిన 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్ ప్రెస్','పఠాన్' లాంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు ఎంతో అలరించగా. ఇప్పుడు ఈ జోడీ మరోసారి తెరపైకి రానుందట. షారుక్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో 'కింగ్' అనే మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపిక ఓ ప్రత్యేక పాత్రలో నటించబోతున్నట్టు సమాచారం. అది కూడా సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసిందట చిత్రబృందం. ప్రతీకార నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో





నటించడానికి దీపికా కూడా చాలా ఉత్సాహంగా ఉందట. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చర్చలు చేస్తోందట చిత్రబృందం. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# మోహన్‌లాల్‌కు జోడీగా మాళవికా మోహన్

## నెటిజన్ల విమర్శలను తిప్పికొట్టిన నటి

ఈ మధ్య సీనియర్ హీరోలకి సరైన జోడి దొరకడం లేదు. వారి వయస్సుకి సరిజోడు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు యంగ్ హీరోయిన్స్‌తో జట్టు– కడుతున్నారు. అప్పుడు కొంత నెటిజన్ల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఆ వయస్సులో యంగ్ భామలతో రొమాంటిక్ ఏంటని తిట్టిపోస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తుండగా, ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు– మాళవిక మోహనన్ తెలియజేస్తూ మాళవిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. ముసలి హీరోలు వారి వయసుకు తగిన పాత్రలు కాకుండా ఇలాంటి వాటిపై ఎందుకు ఆసక్తి చూపిస్తారో అని అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. అయితే ఈ కామెంట్‌పై మాళవిక మోహనన్ సీరియస్‌గా రెస్పాండ్ అయింది. సినిమాలో అతను నన్ను ప్రేమిస్తాడు అని నీకెవరైన చెప్పారా, నువ్వే ఏవో కథలు అల్లేసుకొని ఏది పడితే అది మాట్లాడుతున్నావ్.. నువ్వు ఏదో ఊహించుకొని అవతలి వారి నిందిస్తున్నావు అంటూ ఘాటు–గానే బదులిచ్చింది మాళవిక. ఆ తర్వాత ఈ కామెంట్స్ డిలీట్ చేసినట్టు అర్థమవుతుంది. మాళవిక గతంలో కూడా నెటిజన్స్‌కి గట్టిగానే బదులిచ్చింది. తనపై ఎవరైన నెగెటివ్ కామెంట్ చేస్తే అస్సలు ఊరుకోదు. ఈ అమ్మడి కెరియర్ ఇప్పుడు మంచి జోష్‌లో ఉంది. తెలుగు, తమిళంలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తుంది. ఇక 'హృదయపూర్వం' సినిమా విషయానికి వస్తే, దీనికి సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆంటోని పెరుంబవూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది 'తంగలాన్', 'యుద్ర' సినిమాలతో ప్రేక్షకులను అలరించిన మాళవిక మోహనన్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'సర్దార్ 2' వంటి క్రేజీ ప్రాజెక్టలలో నటిస్తూ ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది.



# బిజీగా ఉంటేనే..ప్రశాంతంగా ఉంటా

## నటి రకుల్ ప్రీత్ మనసులో మాట


నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం



నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకుని వెళ్లింది.... ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకుల ఆదరణ పొందడానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. చిత్రపరిశ్రమలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి. ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ అవకాశాలు అందుకుంటున్నారు. ఇటీవలే 'మేరే హస్బెండ్ కీ బీవీ'తో పలకరించారు. ఈ సినిమాకు ఆమె భర్త జాకీ భగ్నానీ నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆమె అజయ్ దేవ్‌గణ్, మాధవన్‌లు ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. అలాగే నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న రామయణలోనూ ఆమె శూర్పణఖగా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# విలక్షణ నటుడు ఎం. బాలయ్య

*నేడు జయంతి..వర్ధంతి సందర్భంగా*




**హైదరాబాద్,ఏప్రిల్9( వెలుతురు):**
టాలీవుడ్‌లో విలక్షణమైన నటుడు బాలయ్య. అమృతా ఫిలింస్ పతాకంపై ఆయన ఎన్నో చిత్రాలు నిర్మించారు. మంచి రచయిత, దర్శకుడిగా కూడా ఆయన పేరు సంపాదించు కున్నారు. ఏప్రిల్ 9న ఆయన పుట్టినరోజు కావడం..బాలయ్య పుట్టినరోజు నాడే తిరిగిరాని లోకాలకు వెళ్లడం విశేషం.. బాలయ్య పూర్తి పేరు మన్నవ బాలయ్య. 1930 ఏప్రిల్ 9న గుంటూరు జిల్లా అమరావతి సమీపంలోని వైకుంఠపురములో జన్మించారు. నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయిత ఇలా తన బహుముఖ ప్రజ్ఞతో చిత్రసీమకు సేవలందించారు. కథారచయితగా, దర్శకుడిగా, నటుడిగా బాలయ్య తెలుగు చిత్ర పరిశ్రమకుసుపరిచితుడు. సినీరంగంలో విభిన్న పాత్రలలో నటించి ప్రేక్షకులలో మంచి గుర్తింపు ఏర్పర చుకున్నాడు. 1958లో వచ్చిన 'ఎత్తుకు పై ఎత్తు' సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన బాలయ్య దాదాపు 300 సినిమాల్లో నటించారు. బాలయ్య నటుడిగానే కాకుండా నిర్మాతగా, రచయితగా, దర్శకుడిగా పలు విభాగాల్లో పనిచేసి సినీరంగంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. ఈయన కథా రచయితగా 'ఊరికిచ్చిన మాట' సినిమాకు నంది అవార్డును అందుకున్నాడు. 1971లో అమృత అనే బ్యానర్‌ను స్థాపించి సూపర్ స్టార్ కృష్ణ, శోభన్ బాబు, చిరంజీవి వంటి స్టార్ హీరోల సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు. ఆయన తన బ్యానర్ లో 10 సినిమాలను నిర్మించాడు. చెల్లెలి కాపురం చిత్రానికి నిర్మాతగా నంది అవార్డు అందుకున్నాడు. ఆయన దర్శకత్వంలోనే వచ్చిన అన్నదమ్ముల కథ మంచి పేరు తెచ్చుకుంది. కృష్ణంరాజు హీరోగా నటించిన 'నిజం చెబితే నేరమా?' సినిమాతో ఈయన దర్శకుడిగా మెగా ఫోన్ పట్టాడు. 'పసుపు తాడు', 'పోలీస్ అల్లుడు' వంటి సినిమాలకు దర్శకత్వం వహించాడు. బాలయ్య కుమారుడు తులసీరామ్ కూడా కొన్ని చిత్రాల్లో కథానాయకుడిగా నటించాడు. 'మన్మధుడు' సినిమాలో నాగార్జునకు తాతగారిలా, మల్లీశ్వరీలో కత్రినాకైఫ్‌కు తాతగా, మిత్రుడు సినిమాలో బాలకృష్ణ తాతగా మనకు ఎక్కువగా గుర్తుండి పోయారు. చివరగా ఈయన వేణు తొట్టెంపూడి హీరోగా నటించిన 'రామాచారి' సినిమాలో ముఖ్యమంత్రి పాత్రలో నటించాడు.

# మహావీర్ జయంతి

- **10న మాంసం దుకాణాల బంద్**

**హైదరాబాద్,ఏప్రిల్9( వెలుతురు):**
మహావీర్ జయంతి సందర్భంగా ఈ నెల 10న గ్రేటర్‌లోని మాంసం విక్రయాలు జరుపకుండా, దుకాణాలు మూసి వేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది. ఈమేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది ఆదేశాలు జారీ చేశారు. మటన్, బీఫ్ తదితర మాంసం విక్రయ దుకాణాలు, కబేళాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రై పోలీస్ కమిషనర్లకూ సమాచారం అందించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

- **రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి**
- **పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్**

**అచ్చంపేట,ఏప్రిల్9( వెలుతురు):**
నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పును కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు. రైతులు నిలదీయడంతో త్వరలోనే డబ్బులు ఖాతాలో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తుండడంతో ఆందోళనకు గురైన ఖాతాదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగి కిరణ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా

## - ఐదుగురికి గాయాలు

**హనుమకొండ,ఏప్రిల్9( వెలుతురు):**
హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగురోడ్డు వద్ద ఓ ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరో 15 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. బస్సు ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.



# వల్లభనేని వంశీకి మరోమారు రిమాండ్ పొడిగింపు

- **22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు**

**విజయవాడ,ఏప్రిల్8( వెలుతురు):**
సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్‌కు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది అతని కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇంకా అరెస్టు కావలసిన ప్రధాన నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఒకరు. అతడితోపాటు మరి కొంతమంది విదేశాల్లో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది.ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు ఉండగా.. వంశీ, వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాళ్లంతా విజయవాడలోని



జిల్లా జైల్లో ఉన్నారు. ఏ-5గా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగాను గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కిడ్నాప్ కేసులో పీటీ వారెంటుపై కోర్టులో హాజరుపరచడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ కేసులో రంగాతోపాటు కోట్లుదీ సమాన పాత్ర. సత్యవర్ధన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కోట్లే సేకరించి రంగాతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వంశీని అరెస్టు చేసిన మరుక్షణమే ఇద్దరూ ఊరు దాటేశారు. రంగా ఇటీవల ఏలూరులో సీఐడీ బృందానికి దొరికిపోయాడు. మిగతా ఆరుగురిలో విశాఖకు చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం వైపు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్లో తలదాచుకున్న కోట్లు-, మరో ముగ్గురు.. అక్కడి నుంచే సన్నిహితులకు ఫోన్ చేసి కేసు విషయాలను, పోలీసుల కదలికలను తెలుసుకుంటున్నట్లు సమాచారం. పక్కా వివరాలు అందగానే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

- **మంత్రి సవిత ముందే బాహాబాహీకి దిగిన నేతలు**

**కడప,ఏప్రిల్8( వెలుతురు):**
పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గు మన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహ బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన



తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ-డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ-డీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది. ఇసుక -టె-ండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయట పడ్డాయి. ఇసుక -టె-ండర్ల తమ వారికే దక్కాలని, మరెవ్వరికీ ఇసుక టెండర్లు రావొద్దని రవి వర్గీయులు కలక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని రవి వర్గం రాద్ధాంతం చేసింది. దీంతో రాంగోపాల్ రెడ్డి, రవి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాగైతే పార్టీని సంస్థాగతంగా నిర్మించడం సాధ్యం కాదని టీ-డీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ బలోపేతం ఎలా అవుతుందని పలువురు కార్యకర్తలు అంటు-న్నారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలని, పులివెందులలో టీ-డీపీలో నెలకొన్న వర్గ, ఆధిపత్య పోరును చక్కదిద్దాలని అనుకుంటున్నారు.

# రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన

- **కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ**
- **మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం**



**అరకు,ఏప్రిల్8( వెలుతురు):**
కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి



కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్ల అభివృద్ధికి పవన్ చొరవతో అడుగులు పడుతున్నాయి. కాగా ఈ పర్యటనలో వాలంటీ-ర్లు పవన్ కళ్యాణ్ ను కలిశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు.
మీరు ఏ విభాగం కిందకు వస్తారో.. జీతాలు ఎలా ఇచ్చారో చెప్పకుండానే వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని వంచించిందని చెప్పారు. వాలెంటీర్ అనే పదానికి అర్థం ఏంటో కూడా తెలియదు.. ఆ విధంగా గత ప్రభుత్వం మోసం చేసింది.. అనేక సార్లు వాంటర్లపై చర్చించాం.. మరోసారి కేబినెట్ దృష్టికి తీసుకుని వెళతాను.. వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.. కానీ వాలంటీర్లు ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు.. వాలంటీ-ర్లకు సంబంధించి ఏ పేపర్ వర్క్ ప్రభుత్వం దగ్గర లేదు.. అసలు వాలంటీ-ర్ వ్యవస్థ ఉన్నట్లు- అధికారికంగా దాఖలాలే లేవు.. ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి వాలంటీర్లను మభ్యపెట్టారని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.



# అరకు కాఫీ తోటల్లో చెక్క వంతెన నిర్మాణం

- **లాంఛనంగా ప్రారంభించిన డిప్యూటి సిఎం**

ఎకో టూరిజం అభివృద్ధిలో అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చెక్క వంతెన ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటల వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీ-డెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు- చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు- చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు- సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను పవన్ కళ్యాణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# విచారణకు సహకరించండి

- **మన్నె క్రిశాంక్‌కు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్,ఏప్రిల్8 ( వెలుతురు):**
కంచె గచ్చిబౌలి భూముల విషయంలో నకిలీ వీడియోల ప్రసారంపై విచారణకు సహకరించాలని భారాస నేత మన్నె క్రిశాంక్ ను హైకోర్టు ఆదేశించింది. ఆయన పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల ఘటనలో నకిలీ వీడియోలు వైరల్ చేశారని పోలీసుల ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని క్రిశాంక్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. విచారణకు సహకరించాలని ఆయనను ఆదేశించింది. కొణతం దిలీప్‌నకు నోటీ-సులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించి.. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఒకే ఘటనపై నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది రమణారావు కోర్టుకు వెల్లడించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసులు పెట్టారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కంచ గచ్చిబౌలి భూముల ఘటనపై ఆఒ వీడియోలు, ఫొటోలు పోస్ట్ చేసి వైరల్ చేశారని.. సీఎంపై అనుచిత పోస్టులు పెట్టారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com